పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 సోమవారం 05-10-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

# ప్రజలకు ప్రాథమిక సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

- అభివృద్ధి, సంక్షేమ పనులను గడువులోగా పూర్తి చేయాలి
- తాగునీటి సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి
- రూ.57.69 కోట్లతో 9 పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా ఆధునికీకరిస్తున్నాం
- 10 వేల మంది మహిళలకు ఉపాధి, స్వయం ఉపాధి కల్పించేలా నైపుణ్య శిక్షణ
- అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం





2లో

జమలాపురం: ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను హెచ్చరించారు. ఆదివారం ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్తో కలిసి వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, అధికారులు బాధ్యతగా, జవాబుదారీతనంతో ప్రజలకు సేవలందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సరఫరాపై పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వానికి తావులేదన్నారు.

**రూ.57.69 కోట్లతో 9 మోడల్ స్కూళ్లు**

మధిర నియోజకవర్గంలో 9 పాఠశాలలను అన్ని సదుపాయాలతో మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దేందుకు రూ.57.69 కోట్లు మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాఠశాలల ఆధునికీకరణ, మౌలిక సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేసి విద్యార్థులకు త్వరితగతిన

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ



2 లో..

- తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంది.
- (పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్)

## రాష్ట్ర సాగునీటి పారుదల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

అధ్యక్షతన జరిగిన ఉమ్మడి నల్లొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం



2 లో..

# రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు

- కుప్పంకు నీళ్లిస్తూ పాలమూరు రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్రంలో కరవు మండలాలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్
- రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ హామీ ఏమైందని సూటి ప్రశ్న
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులని విమర్శలు



2లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నారంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కృష్ణా నది జలాలు పొరుగు రాష్ట్రంలోని కుప్పంకు వెళుతున్నాయని,

## రాహుల్ గాంధీ సంకల్పానికి కార్యరూపం ఇచ్చి బీసీ కుల గణనను సాకారం చేసిన నాయకుడు రేవంత్ రెడ్డి అని పేర్కొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్




శంషాబాద్ లో ఆదివారం నిర్వహించిన టీపీసీసీ ఓబీసీ బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో రాష్ట్రానికి బీసీ నేత సీఎం కావడం ఖాయమని అన్నారు. బీసీ సీఎం అభ్యర్థికి రాహుల్, ఖర్గే, రేవంత్ రెడ్డి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏ వర్గానికో.. ఏ ఒక్కరికో.. లేదా ఒక ప్రాంతానికో సొంతం కాదని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వారికి దక్కాలనేదే రాహుల్ నినాదమని వివరించారు. అన్ని కులాల మద్దతుతో తమ వాటా దక్కించుకుంటాం అవసరమైతే లాక్కుంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ అని చెప్పుకునే మోదీ.. బీసీలకు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఇక రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని 100 సీట్లకు తగ్గకుండా సీట్లు వస్తాయని తెలిపారు. రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్రతో ఎవరు ఎంతో వారికి అంత అనేది నినాదంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 55 శాతానికి పైగా సర్పంచ్ లను చేశామని.. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో 58 శాతం బీసీలకు సీట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. మంత్రివర్గంలో, ఎమ్మెల్సీల్లో, కార్పొరేషన్లలో బీసీల సంఖ్యను పెంచుతామని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రుల సహకారంతో కుల సర్వే నిర్వహించి డాక్యుమెంట్ ఇచ్చామని పేర్కొన్నారు. బీసీ వంచన చేస్తున్న మోదీ.. తెలంగాణ పిలుపు కేంద్రానికి కనువిప్పు కావాలని అన్నారు. మోదీ గద్దె దిగే టైం వచ్చిందని ఆరోపించారు. అలాగే రానున్న ఎన్నికల్లో రాహుల్ ప్రధాని కావడం తథ్యమని.. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా కుల సర్వే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కులాలను పక్కనపెట్టి బీసీలు అందరూ - మిగతా 2 లో

## మానాన్ని కూల్చేయాలనుకున్నా: పైదుబాయ్ కోపైలట్ వాంగ్మూలం



- పైదుబాయ్ విమానాన్ని కూల్చేయాలన్నది తన ప్లానేనన్న కోపైలట్
- విచారణలో నేరాన్ని అంగీకరించిన హమామ్ అల్-హమామీ
- కెప్టెన్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి దాడి చేశానని వెల్లడి
- హమామ్ సోషల్ మీడియాలో వేలకొద్దీ ఉగ్రవాద పోస్టుల గుర్తింపు
- ఈ కుట్ర వెనుక ఉగ్రసంస్థల హస్తంపై ఇజ్రాయెల్, సౌదీ ఏజెన్సీల దర్యాప్తు

పైదుబాయ్ విమానం హైజాక్ - మిగతా 2 లో

## ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా దాడి



- ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా డ్రోన్ల దాడి
- సుమీ నగరంలోని కుసుమ్ గ్రూప్ ప్లాంట్ దాదాపు ధ్వంసం
- దాడిలో ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- దాదాపు రూ.400 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా

రష్యా–ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం - మిగతా 2 లో

# సరిహద్దు చొరబాటుపై భగ్గుమన్న భారత్

- పాక్ దౌత్యవేత్తకు సమన్లు
- సరిహద్దు చొరబాట్లపై పాకిస్థాన్ దౌత్యవేత్తకు భారత్ సమన్లు
- పంజాబ్ సరిహద్దుల్లో ఇద్దరు చొరబాటుదారులను కాల్చిచంపిన బీఎస్ఎఫ్
- పాక్ ఆరోపణలను ఖండించిన భారత్.. నార్కోటిక్స్ ముఠాల పనేనని ఆరోపణ
- చనిపోయింది అమాయక పౌరులంటూ భారత దౌత్యవేత్తకు పాక్ నిరసన
- ఘటనపై దర్యాప్తు జరపాలని పరస్పరం డిమాండ్ చేసుకుంటున్న ఇరు దేశాలు



2లో

సరిహద్దుల గుండా అక్రమ చొరబాట్లను పాకిస్థాన్ ప్రోత్సహిస్తోందంటూ భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశంపై గట్టి నిరసన తెలిపేందుకు, నిన్న ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ తాత్కాలిక దౌత్య అధికారికి సమన్లు జారీ చేసింది. పంజాబ్ సరిహద్దుల్లో జరిగిన ఘటనపై పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 2వ తేదీన పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్ వద్ద అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఈ ఘటన చోటుచేసుకుంది. పాకిస్థాన్ వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు భారత భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించారు. వెనక్కి వెళ్లిపోవాలని

# రాష్ట్ర సాగునీటి పారుదల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి – ఈ సమావేశంలో ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాస (=ఞ=) పరిహారం, మరియు అటవీ శాఖ క్లియరెన్స్ వంటి కీలక సమస్యలపై సమగ్రంగా చర్చించాము. పెండింగ్ పనులను వేగవంతం చేసి, ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయడం ద్వారా రైతులకు సత్వరమే సాగునీరు అందించాలని అధికారులను కోరాము. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు

మొదటిపేజీ తరువాయి – కానీ మన మహబూబ్‌నగర్ రైతులకు మాత్రం చుక్క నీరు అందడం లేదని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేళ్లలో ఏ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుపై శ్రద్ధ పెట్టకపోవడం వల్లే రాష్ట్రం నేడు కరవుతో అల్లాడుతోందని విమర్శించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, ప్రభావిత మండలాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎల్ నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా కరవు మండలాలను ప్రకటించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోందన్నారు. "నార్లాపూర్ రిజర్వాయర్‌పై కొంతైనా ఖర్చు చేసి ఉంటే, ఈరోజు దాన్ని నింపుకొని కల్వకుర్తి ఆయకట్టుకైనా నీరందించే అవకాశం ఉండేది. దానివల్ల భూగర్భ జలాలు కూడా పెరిగేవి" అని కవిత అభిప్రాయపడ్డారు. కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. పాలమూరు-రంగారెడ్డి వంటి ఎత్తిపోతల పథకాలను నింపకుండా మన నీటిని ఏపీకి తరలిస్తున్నారని ఆరోపించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కేవలం 6-7 గంటల కోతలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికే కాకుండా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన పట్టణాల్లోనూ తాగునీటి ఎద్దడి మొదలైందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కరవుతో నష్టపోతున్న రైతులకు, ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని, 60 నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌చార్జ్‌లు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని కవిత భరోసా ఇచ్చారు.

# మానాన్ని కూల్చేయాలనుకున్నా: ఫ్లైదుబాయ్ కోపైలట్ వాంగ్మూలం

మొదటిపేజీ తరువాయి – యత్నం కేసులో నిందితుడైన కోపైలట్ హమామ్ అల్-హమామీ విచారణలో సంచలన విషయాలు వెల్లడించాడు. ఉద్దేశపూర్వకంగానే విమానాన్ని కూల్చివేయాలని ప్రయత్నించానని అంగీకరించాడు. చావంటే తనకు ఏమాత్రం భయం లేదని దర్యాప్తు అధికారులతో స్పష్టం చేశాడు. ఇజ్రాయెల్‌కు వెళ్తున్న ఎఫ్ జెడ్ 1073 విమానంలో పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి, ఆ తర్వాత తన పథకం ప్రకారం దాడికి పాల్పడినట్లు హమామ్ ఒప్పుకున్నాడు. ప్రార్థన చేసుకుంటానని చెప్పి కెప్టెన్ దృష్టి మరల్చి, విమానంలోని గొడ్డలితో (ఎత్తుంప్త ఖఞవ) దాడికి యత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈ ఘటనపై ఇజ్రాయెల్, సౌదీ అరేబియా దర్యాప్తు బృందాలు లోతుగా విచారణ జరుపుతున్నాయి. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో గానీ, ఇరాన్‌తో గానీ ఏమైనా సంబంధాలున్నాయా అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. హమామ్ యూఏఈలో జన్మించాడు. అతడి తండ్రి ఒమన్‌కు, తల్లి సిరియాకు చెందినవారు. ఫ్లైదుబాయ్‌లో చేరడానికి ముందు అతను ఒమన్, సిరియా, మొరాకోలలో నివసించాడు. సిరియాలో ఎక్కువ కాలం నివసించినందున, అక్కడి సుదీర్ఘ అంతర్యుద్ధం సమయంలో అతను ఉగ్రవాదం వైపు ఆకర్షితుడై (రాడికలైజ్) ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అతని సోషల్ మీడియా ఖాతాల్లో వేలకొద్దీ ఉగ్రవాద సంబంధిత పోస్టులు, సందేశాలను అధికారులు గుర్తించారు. అయితే, ఈ కుట్ర వెనుక ఇంకెవరైనా ఉన్నారా అన్న విషయాన్ని మాత్రం అతను ఇంకా వెల్లడించలేదు. కేసులో విచారణ కొనసాగుతోంది.

# ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా దాడి

మొదటిపేజీ తరువాయి – దాల్చుతున్న వేళ, ఉక్రెయిన్‌లోని భారతీయ ఫార్మా కంపెనీపై భీకర దాడి జరిగింది. రష్యా ప్రయోగించిన డ్రోన్లు సుమీ నగరంలోని 'కుసుమ్ గ్రూప్'కు చెందిన ఫార్మా ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. మృతులు, క్షతగాత్రుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ దాడిలో ప్లాంట్‌లోని ప్రధాన నిర్మాణం దాదాపు పూర్తిగా ధ్వంసమైంది. డ్రోన్లు దాడి చేసిన ప్రాంతం నుంచి భారీగా పొగ కమ్ముకున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ దాడి వల్ల సుమారు రూ.400 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. విశేషమేమిటంటే.. రెండేళ్లకు పైగా యుద్ధం జరుగుతున్నప్పటికీ, ఈ ప్లాంట్ నిరంతరాయంగా ఉత్పత్తిని కొనసాగిస్తూనే ఉంది. తాజా దాడితో కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. భారతీయుడైన రాజీవ్ గుప్తా నేతృత్వంలో కుసుమ్ గ్రూప్ నడుస్తోంది. ఈ సంస్థ 1994లో భారతీయ ఔషధాలను ఉక్రెయిన్‌కు ఎగుమతి చేసే డిస్ట్రిబ్యూటర్‌గా ప్రారంభమై, ఆ తర్వాత సొంత బ్రాండ్లను మార్కెటింగ్ చేసింది. 2009లో సుమీ నగరంలో తయారీ ప్లాంట్‌ను స్థాపించింది. ఈ గ్రూప్ ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్ వంటి 9కి పైగా దేశాలకు 50 రకాల జనరిక్ ఔషధాలను విక్రయిస్తోంది. గత కొంతకాలంగా రష్యా.. చవకైన, వేగవంతమైన షాహెద్ డ్రోన్లతో ఉక్రెయిన్‌పై నిరంతరం దాడులు చేస్తోంది. ఈ డ్రోన్లను అడ్డుకోవడం ఉక్రెయిన్ వాయు రక్షణ వ్యవస్థలకు సవాలుగా మారింది. ఇదే సమయంలో, ఉక్రెయిన్ కూడా దేశీయంగా తయారుచేసిన 'ఎఫ్‌పీ-7' బాలిస్టిక్ క్షిపణిని ఈ వారంలో తొలిసారిగా ప్రయోగించినట్లు ప్రకటించింది. దీని పరిధి సుమారు 250 కిలోమీటర్లు కావడం గమనార్హం.

# సరిహద్దు చొరబాటుపై భగ్గుమన్న భారత్

మొదటిపేజీ తరువాయి – సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వారు పట్టించుకోలేదు. పైగా సరిహద్దు కంచె వైపు దూసుకెళ్తుండటంతో వారిని భద్రతకు ముప్పుగా భావించిన బీఎస్ఎఫ్ బలగాలు కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఈ ఘటనపై పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవి, దురుద్దేశంతో కూడినవని భారత్ కొట్టిపారేసింది. పాకిస్థాన్ నుంచి పనిచేస్తున్న సాయుధ నార్కోటిక్స్ సిండికేట్ల కార్యకలాపాల్లో భాగంగానే ఈ చొరబాట్లు జరుగుతున్నాయని ఆరోపించింది. ఇలాంటి కార్యకలాపాలపై, అలాగే దీని వెనుక పాకిస్థాన్ సరిహద్దు దళాల ప్రమేయం ఉందన్న ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఇస్లామాబాద్‌ను భారత్ డిమాండ్ చేసింది. సరిదిద్దుబాటు చర్యలు తీసుకోవాలని, అంతర్జాతీయ సరిహద్దు పవిత్రతను గౌరవించాలని హితవు పలికింది. మరోవైపు, ఈ ఘటనపై పాకిస్థాన్ కూడా తీవ్రంగానే స్పందించింది. ఇస్లామాబాద్‌లోని భారత అగ్రశ్రేణి దౌత్యవేత్తను పిలిపించి నిరసన తెలియజేసింది. బీఎస్ఎఫ్ కాల్పుల్లో మరణించిన ఇద్దరూ నిరాయుధులైన అమాయక పౌరులని ఆరోపించింది. ఈ ఘటనపై తక్షణమే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది. ఈ విధంగా ఒకే ఘటనపై ఇరు దేశాలు భిన్న వాదనలు వినిపిస్తూ, దౌత్యపరమైన నిరసనలు తెలుపుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# రాహుల్ గాంధీ సంకల్పానికి కార్యరూపం ఇచ్చి బీసీ కుల గణనను సాకారం చేసిన నాయకుడు రేవంత్ రెడ్డి అని పేర్కొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి – ఏకం కావాలని వివరించారు. తాము న్యాయమైన కోరికనే కోరుతున్నామని.. మన వాటా మనకు వచ్చే వరకు పోరాడాలని ఈ మేరకు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అటు ఇదే విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతుందో తెలుసుకోవడం కేవలం లెక్కల కోసం కాదు వారి హక్కులు, వాటా, అవకాశాలు, అభివృద్ధికి సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు ఇది పునాదని అన్నారు. బీసీల హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని.. కుల గణన జరగాలి.. బీసీలకు న్యాయం జరగాలి.. జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు దక్కాలని తెలిపారు. సామాజిక న్యాయం సాధించే వరకు తమ గొంతు బలంగా వినిపిస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

# ప్రజలకు ప్రాథమిక సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

మొదటిపేజీ తరువాయి – అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

**బ్రిడ్జి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి**

రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బ్రిడ్జిల నిర్మాణ పనుల్లో ఆలస్యం జరగకుండా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. పనులు ఆలస్యమైతే ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయని, నిర్ణీత గడువులోగా రవాణా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు.

**10 వేల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ**

మెప్మా ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని 10 వేల మంది మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా నైపుణ్య శిక్షణ అందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రంగాలను గుర్తించి వాటిలో శిక్షణ అందించడం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలన్నారు.

**అభివృద్ధి పనులకు విద్యుత్ స్తంభాలు అడ్డంకి కాకూడదు**

రహదారుల విస్తరణతో పాటు ఇతర అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం లోపించి అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా చూడాలని స్పష్టం చేశారు.

**భూ రీ-సర్వే పారదర్శకంగా పూర్తి చేయాలి**

భూ రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రజల నుంచి ఫిర్యాదులకు తావులేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. రీ-సర్వే అనంతరం భూ రికార్డుల నమోదును కూడా అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలను అధికారులు గడువులోగా పూర్తి చేయడంతో పాటు ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు టీ. మధుసూదన్, వీ. మోహన్ రావు, సీఈ గౌతం రెడ్డి, ఎస్ఈ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, తహశీల్దార్ సునీత ఎలిజబెత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ

మొదటిపేజీ తరువాయి – ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం. రాహుల్ గాంధీ గారి ఆశీస్సులతో, సీఎం శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం. ాదీజలు, ాజలు, ాులు, మైనార్టీలకు సామాజిక న్యాయం అందించడమే లక్ష్యం గా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ తెలియజేశారు

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు దిశగా భారత్ కీలక అడుగు

తమకు నాలుగు ప్రతిపాదనలు అందాయని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రి సిబిహా తెలిపారు. భారత్, అమెరికా, టర్కీ, ఈజిప్ట్ నుంచి వచ్చిన ప్రతిపాదనల్లో.. భారత్ ప్రతిపాదన అత్యంత సమగ్రంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

**భారత్ ప్రతిపాదనలో ఏముంది?**

భారత్ ప్రతిపాదన వివరాలను పూర్తిగా బయటపెట్టలేదు. అయితే ఉక్రెయిన్ ప్రకారం.. ఇంధన రంగంతో పాటు నల్ల సముద్రంలో కాల్పుల విరమణకు సంబంధించిన అంశాలు ఇందులో ఉన్నాయి. ఇంధన కేంద్రాలు, ఓడరేవులపై దాడులు నిలిపివేయడం కూడా కీలక అంశంగా ఉంది. నల్ల సముద్రంలో నౌకాయానం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సజావుగా సాగేందుకు ఇది ఉపయోగపడే అవకాశం ఉంది.

**నాలుగు ప్రతిపాదనలు**

రష్యా-ఉక్రెయిన్ కాల్పుల విరమణ కోసం ప్రస్తుతం నాలుగు దౌత్య ప్రతిపాదనలు చర్చలో ఉన్నాయి. టర్కీ, ఈజిప్ట్ కలిసి నల్ల సముద్రంలో ధాన్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు వీలు కల్పించే సంధిని ప్రతిపాదించాయి. అమెరికా ఇంధన మౌలిక వసతులపై దాడులు నిలిపివేయడంపై దృష్టి పెట్టింది. భారత్ ప్రతిపాదన మాత్రం ఇంధన రంగం, నల్ల సముద్రం అంశాలను కలిపి చూస్తోంది.

**ఉక్రెయిన్ ఏం చెబుతోంది?**

కాల్పుల విరమణలో ఇంధన రంగం, నల్ల సముద్రం రెండూ కలిసే ఉండాలని ఉక్రెయిన్ కోరుతోంది. ఓడరేవులు సహా అన్ని ఇంధన మౌలిక వసతులపై దాడులు పూర్తిగా ఆగాలని సిబిహా స్పష్టం చేశారు. అదే సమయంలో యుద్ధ ప్రాంతం వెంట షరతులు లేని కాల్పుల విరమణను కూడా పరిశీలించేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని తెలిపారు.



**మోదీపై పుతిన్ ప్రశంసలు**

ఈ పరిణామాల మధ్య రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ప్రధాని నరేంద్ర మోదీ శాంతి ప్రయత్నాలను ప్రశంసించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే అంశాన్ని మోదీ పదేపదే ప్రస్తావిస్తున్నారని ఇటీవల ఓ కార్యక్రమంలో చెప్పారు. ఇరువైపులా ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం మోదీకి మంచి ఆలోచనలు ఉన్నాయని పేర్కొన్నారు. శాంతియుతంగా, త్వరగా సమస్య పరిష్కారం కావాలని మోదీ కోరుతున్నారని పుతిన్ అన్నారు.

**ముందున్న సవాలు ఏంటి?**

భారత్ ప్రతిపాదనకు ఉక్రెయిన్ సానుకూలంగా స్పందించినా.. కాల్పుల విరమణ అమలుకు రష్యా అంగీకారం కూడా కీలకం. ప్రస్తుతం నాలుగు ప్రతిపాదనలపై చర్చలు కొనసాగుతున్నాయి. వాటిలో ఏది ఆచరణలోకి వస్తుందన్నది రాబోయే దౌత్య చర్చలపై ఆధారపడి ఉంటుంది.

# మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పండి

మొదటిపేజీ తరువాయి – ఈ వ్యవహారంపై బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమిటీ సూచించింది. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే నేతృత్వంలోని ఈ కమిటీ, ప్రధాని వీడియో తొలగింపును ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. దేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాని వీడియోను తొలగించడం తీవ్రమైన విషయంగా పేర్కొంది. మూడు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే ఫేస్‌బుక్‌కు ప్రస్తుతం ఉన్న 'సేఫ్ హార్బర్' రక్షణను తొలగించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించినట్టు సమాచారం. అలా జరిగితే సోషల్ మీడియా సంస్థ అధికారులపై నేరుగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపింది. జులై 23న ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సెల్ఫీ వీడియోను పోస్టు చేశారు. తర్వాత అదే వీడియోను ఫేస్‌బుక్‌లో కూడా షేర్ చేశారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజీపై కఠిన చర్యలు తీసుకుంటామని దాంట్లో హామీ ఇచ్చారు. అయితే ఫేస్‌బుక్‌లో ఆ వీడియో కొద్దిసేపు కనిపించకుండా పోవడంతో వివాదం చెలరేగింది. విమర్శలు రావడంతో మెటా వెంటనే ఆ పోస్టును పునరుద్ధరించింది. ఇటీవల పార్లమెంటరీ కమిటీ ఎదుట హాజరైన మెటా ప్రతినిధులు, ఇది సాంకేతిక లోపం వల్ల జరిగిందని క్షమాపణ చెప్పారు. అయితే ఐటీ శాఖ ఆ వివరణను పూర్తిగా అంగీకరించలేదు. నిజంగా సాంకేతిక లోపమే అయితే అలాంటి సమస్యలు మళ్లీ రాకుండా మెటా తన వ్యవస్థలను మెరుగుపరచాలని సూచించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన అసభ్యకర కంటెంట్ ప్రకటనల రూపంలో కనిపిస్తున్న వ్యవహారంపైనా మెటాపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నోటీసు ఇచ్చింది. ఈ అంశంపై పార్లమెంటరీ కమిటీ మరోసారి హెచ్చరిక జారీ చేసింది. గూగుల్, యూట్యూబ్, ఎక్స్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ సహా అన్ని సోషల్ మీడియా వేదికలు చిన్నారులపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్‌ను కట్టడి చేసే నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కమిటీ స్పష్టం చేసింది. ఉల్లంఘనలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు



మొదటిపేజీ తరువాయి – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సాంకేతిక ప్రగతికి, పెట్టుబడులకు కేంద్రంగా నిలవనుందనడానికి విజయవాడలో జరిగిన పాన్ ఐఐటీ అమరావతి సమ్మిట్ 2026 నిలువుటద్దం పట్టింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక ఘట్టాలు ఆవిష్కృతమయ్యాయి. డీప్‌టెక్నాలజీ అభివృద్ధికి ఊతమిచ్చేలా రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు చేస్తూ చారిత్రక 'అమరావతి డిక్లరేషన్' విడుదల చేయడంతో పాటు, "మేకిన్ అమరావతి" సంకల్పంతో రూపొందించిన ఐదు "క్యూ-శివ" క్వాంటం కంప్యూటర్లను సీఎం ఆవిష్కరించారు. క్యూబిట్ ఫోర్స్ సంస్థ, చండీఘడ్ యూనివర్సిటీ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్యూ-శివ కంప్యూటర్లు మినీ టెస్టింగ్ క్వాంటం ల్యాబ్‌లుగా పనిచేస్తాయి. వీటితో పాటు 4 కెల్విన్ ప్రాసెసర్ 'సృష్టి'ని కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యూబిట్ సంస్థ సీఈఓ వెంకటసుబ్రమణ్యం మాట్లాడుతూ.. ఈ కంప్యూటర్ల తయారీకి అవసరమైన కొన్ని కీలక కాంపోనెంట్లు ప్రపంచంలో ఒకటి రెండు చోట్ల మాత్రమే లభిస్తాయని, అలాంటివి మన మచిలీపట్నంలో దొరకడం విశేషమని తెలిపారు. తమ ప్రయత్నానికి సీఎం చంద్రబాబు అందించిన సహకారం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. అనంతరం క్యూబిట్ ప్రతినిధుల కృషిని అభినందించిన ముఖ్యమంత్రి, వారితో కలిసి సెల్ఫీ దిగి ఉత్సాహపరిచారు.

**అమరావతి డిక్లరేషన్.. డీప్‌టెక్‌కు ఊతం**

ఈ సదస్సులో ఏపీ ప్రభుత్వం, పాన్ ఐఐటీ అలుమ్ని ప్రతినిధులు సంతకాలు చేసిన 'అమరావతి డిక్లరేషన్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీని ప్రకారం, అమరావతిలో ఏపీ ప్రభుత్వం-పాన్ ఐఐటీ అలుమ్ని ఇండియా ఆధ్వర్యంలో ఒక శాశ్వత కౌన్సిల్ ఏర్పాటు కానుంది. డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహించేందుకు రూ.500 కోట్ల పాన్ ఐఐటీ అమరావతి వెంచర్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కౌన్సిల్ ద్వారా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, స్టార్టప్‌లను సమన్వయం చేస్తారు. రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 10 ఇండస్ట్రీ చైర్స్ ఏర్పాటు చేయడం, 100 మంది గ్లోబల్ ఐఐటీ మెంటర్లతో స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయడం, 23 ఐఐటీల నుంచి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ వంటివి ఈ డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలు. క్వాంటమ్-ఏఐ, సెమీకండక్టర్లు, స్పేస్-డిఫెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించి, 2030 నాటికి కనీసం 50 స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు.

**క్వాంటం వ్యాలీగా అమరావతి: సీఎం చంద్రబాబు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "గతంలో ఐటీని ప్రోత్సహిస్తే ప్రపంచవ్యాప్తంగా మన తెలుగువారు నిపుణులుగా ఎదిగారు. ఇప్పుడిక సిలికాన్ వ్యాలీ గురించి కాదు, అమరావతిలోని క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం చర్చించుకుంటుంది" అని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను విజన్ 2020 తీసుకువచ్చినప్పుడు కొందరు '420' అంటూ హేళన చేశారని, కానీ దాని ద్వారానే విద్యుత్, రహదారుల వంటి రంగాల్లో సంస్కరణలు వచ్చాయని గుర్తుచేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదగడాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. జాతి నిర్మాణంలో భాగమైన ఐఐటీయన్లు వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఐబీఎం-టీసీఎస్, ఎల్ అండ్ టీ సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి అమరావతి నుంచే ప్రారంభమవుతాయని చంద్రబాబు ప్రకటించారు. భవిష్యత్తులో కేవలం వినియోగించుకోవడమే కాకుండా, క్వాంటం కంప్యూటర్లను తయారు చేసి ఎగుమతి చేసే స్థాయికి ఆంధ్రప్రదేశ్ చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## దశదినకర్మలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు





**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ–పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము) పినపాక అక్టోబర్ 4 :-** పినపాక మండలం 1)ఏడుళ్ల బయ్యారం గ్రామంలో ఇటీవల ప్రమాదశత్తు గాయపడి మరణించిన బి టి పి ఎస్ ఉద్యోగి దొడ్డ సంతోష్ రెడ్డి. 2) మల్లారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోడిరెక్కల రమేష్ తండ్రిగారైన గురుమూర్తి ఇటీవల మరణించగా దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, గుమ్మడి గాంధీ,మాజీ ఎంపీపీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు వార్డ్ నెంబర్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాణం గుర్తు ను గెలిపించండి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి..



**మహేశ్వరం, అక్టోబర్ 4, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ఆర్టీసీ అధ్యక్ష యూనియన్ ఎన్నికలలో టీఎంయూ నుండి పోటీ చేస్తున్న రాజిరెడ్డి (బాణం) గుర్తును గెలిపించాలని టిపిసిసి సభ్యుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం ఆర్టీసీ బస్సు డిపోను సందర్శించి బాణం గుర్తుకు ఓటు వేయాలని ఆయన కార్మికులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ ఎన్నికలలో రాజిరెడ్డిని గెలిపిస్తే ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను అన్ని రంగాలలో ఆదుకుంటుందని అన్నారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్మికులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే బాణం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మహేశ్వరం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్ నియోజకవర్గం ఐఎన్ టీయుసి అధ్యక్షుడు నడికుడి శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, పాండు నాయక్ గోపాల్ నాయక్, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి ఇంద్రన్న ఆశయ సాధన కోసం కృషి

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..



**మహేశ్వరం, అక్టోబర్ 4, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** బడుగుల ఆశాజ్యోతి, పేద బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేసిన రాజకీయ నాయకుడు ఇంద్రన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం ఇంద్రారెడ్డి జయంతి కార్యక్రమంలో భాగంగా కౌకుంట్ల గ్రామంలో ఇంద్రారెడ్డి సమాధి వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అక్టోబర్ 4న రైతు కుటుంబంలో జన్మించి విద్యార్థి దశ నుండే ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని ఆమె గుర్తు చేశారు. ఒక గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించి నాలుగు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై ఉమ్మడి రాష్ట్ర మంత్రి వర్గంలో పలు కీలక శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించి తనదైన శైలిలో మంచి ముద్ర వేసుకున్నారని అన్నారు. ఇంద్రారెడ్డి జీవితం పదవుల కోసం కాకుండా ప్రజల కోసం, ప్రాంతం అభివృద్ధి కోసం, తెలంగాణ భవిష్యత్తు కోసం పరితపించిన గొప్ప నాయకుడని కొనియాడారు. నేటి యువత ఆయన మార్గంలో పయనించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , బడంగ్ పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిరెడ్డి రామిరెడ్డి నాయకులు జంగారెడ్డి, నరేందర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## గుంతల రోడ్డుపై అదుపుతప్పిన బైక్ వ్యక్తికి తీవ్ర గాయాలు...!




**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి)అశ్వాపురం అక్టోబర్ 4 :-** అశ్వాపురం మండలం మొండికుంట మెయిన్ రోడ్డుపై ఏర్పడిన భారీ గోతుల్లో అదుపుతప్పి ద్విచక్ర వాహనం కిందపడటంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అతడిని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. "రోడ్డుపై గుంతలు కాదు.. ప్రమాదాలకు ఆహ్వానం పలికే మృత్యుకుహరాలు" అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు ఆర్అండ్‌బీ శాఖ అధికారులు వెంటనే స్పందించి గోతులను పూడ్చి, రహదారిని మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటం

ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ భద్రాద్రి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 04(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):**ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ వారి హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ జాతీయ ఉపాధ్యక్షులు కాల్వ భాస్కరరావు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సామాజిక సమానత్వం, న్యాయం కోసం నిరంతరం ఉద్యమించాలని ఆయన సూచించారు. పాల్వంచలో జాతీయ ఉపాధ్యక్షులు కాల్వ భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ భద్రాద్రి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించారు. నూతన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షుడిగా బండి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొత్తపల్లి సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా గజ్జి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వాసుమల్ల సుందర్రావు, బండి నాగరాజు, బిల్లా సృజిత్, కార్యదర్శులుగా బండి నాగేశ్వరరావు, బండి రామచందర్, ఇస్నపల్లి నాగరాజు, కోశాధికారిగా వలమల్ల బాబురావు నియమితులయ్యారు. కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు కాల్వ ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాల్వ భాస్కరరావు మాట్లాడుతూ సమాజంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంఘం నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ అణగారిన వర్గాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి జిల్లాలో ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ప్రకటించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం తరఫున ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

# చెన్నూరు మండల వార్డు మెంబర్స్ ఫోరం కమిటీ ఎన్నిక



**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు::** తెలంగాణ వార్డ్ మెంబర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి నాగబెల్లి జ్యోతి అనుమతి, ఆశీస్సులతో, మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి ముక్త సంతోష్ కుమార్, చెన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జి సల్వాల విష్ణువర్ధన్, చెన్నూరు మండల ఇన్‌చార్జి దేనవేని సంతోష్ ఆధ్వర్యంలో చెన్నూరు మండల వార్డు సభ్యుల ఫోరం మండల కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ

**గౌరవ సలహాదారు:**
దుర్గం జంపయ్య
**మండల అధ్యక్షుడు:**
గాలిపల్లి కిష్టస్వామి
**ఉపాధ్యక్షులు:**
మంత్రి సమ్మయ్య, ఎడ్ల లక్ష్మణ్
**జనరల్ సెక్రటరీ:**
వడ్లకొండ రాజయ్య
**సెక్రటరీలు:**
చిట్యాల మహేందర్, దాగం కుమార్, జనగామ స్వామి, లేతకరి రాజేష్

యూత్ విభాగం
**యూత్ అధ్యక్షుడు:**
ముడిమడుగుల రాజశేఖర్
**వైస్ ప్రెసిడెంట్:**
రామిండ్ల మహేష్
**జనరల్ సెక్రటరీ:**
జనగామ రాజేంద్రప్రసాద్
**సెక్రటరీలు:**
ముడిమడుగుల స్వామి, అంగ సంపత్

మహిళా విభాగం
**గౌరవ అధ్యక్షురాలు:**
జాడి బుచ్చమ్మ
**మహిళా విభాగం అధ్యక్షురాలు:**
ఎనగందుల సావిత్రి
**ఉపాధ్యక్షులు:**
ఆది సుమాంజలి, దుర్గం మౌనిక
**జనరల్ సెక్రటరీ:**
నస్పూరి తిరుమల
**జాయింట్ సెక్రటరీలు:**
కొర్తె భూలక్ష్మి, దుర్గం మౌనిక, తొర్రి మని

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చెన్నూరు మండలంలోని వార్డు సభ్యుల సమస్యలు, హక్కులు సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేసి ఫోరంను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. వార్డు సభ్యుల హక్కుల సాధన, స్థానిక సంస్థల బలోపేతం ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ వార్డ్ మెంబర్స్ ఫోరం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

# రైతు సంక్షేమం నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

మంత్రి పొంగులేటి



**కొత్తగూడెం, అక్టోబర్ 4 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** రాష్ట్ర ఖజానాపై ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నప్పటికీ పేదల సంక్షేమ పథకాలు ఎక్కడా ఆగకుండా ముందుకు తీసుకెళ్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, మహిళలు, పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని భూ సమస్యలను పరిష్కరించి అర్హులకు పట్టాలు అందిస్తామని, పోడు భూముల సమస్యపై త్వరలోనే ప్రభుత్వం నుంచి తీపి కబురు వస్తుందని హామీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామపంచాయతీలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు దేవరగట్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు.

**రైతులకు అండగా ప్రభుత్వం**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల పాటు దొరల పాలన సాగిందని మంత్రి విమర్శించారు. పరిస్థితులు సృష్టించారని ఆరోపించారు. అలాంటి పాలనతో విసిగిపోయిన రైతులు ప్రజా ప్రభుత్వాన . ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విడతగా 4.5 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించామని, ఇప్పటికే 2.5 లక్షల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. రెండో, మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులకు ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలోని పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్నకు మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు.

## ఐ టి సి రోటరీ క్లబ్ అధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం



**బూర్గంపాడు అక్టోబర్ 4 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** ఐటిసి అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా, సారపాక వారిచే ఉచిత వైద్య శిబిరం సారపాక జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఆదివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సారపాక సర్పంచ్ శ్రీ కిషోర్ శివరాం నాయక్ ఉప సర్పంచ్ శ్రీ కెరమేష్ ప్రారంభించారు. ఈ శిబిరానికి ఐటిసియూనిట్ హెడ్ శైలేందర్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ లు అయిన ఆర్ పి సింగ్ డేవిడ్ ఆలివర్ స్థానిక ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ప్రాథమిక పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని సుమారు 392 మంది ప్రజలు వినియోగించుకున్నారు. ఈ శిబిరానికి రోటరీ సభ్యులైన రాంబాబు, . దాస్, శ్యామ్ కిరణ్, రాయ్, ప్రఫుల్ల, జనరల్ మేనేజర్ చెంగల్ రావు, సాయిరాం, గోవిందరావు, ఫణి కుమార్, సూర్యప్రకాష్, మురళీకృష్ణ, తిరుపతిరావు, శివరాం కృష్ణన్, . శ్రీనివాసరావు పాల్గొన్నారు. మరియు రోటరాక్ట్ తరఫున చరణ్, రమ్య, సుమంత్, అన్విత, వెంకటేష్, యశ్వంత్, రోహిత్, మయంక్, సాహితి, షాలిని, శ్రావణి, నితీష్ పాల్గొన్నారు. గుత్తే దారులు తరఫున పాకాల దుర్గ ప్రసాద్, సత్య నారాయణ, బసప్ప రమేష్, యేసేబు, వర్గిస్, మహేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, యాకూబ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి జిల్లా కలెక్టర్ అంకిత్



అక్టోబర్ 05 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేత

గ్రామ శాఖ అధ్యక్షులు ధరణి మణికంఠచార్యులు ఆధ్వర్యంలో



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంక్షేమ సంఘ భవనం నిర్మాణంలో ఉన్నది. గ్రామంలో సంఘం తరఫున కమ్యూనిటీ హాల్ గురించి గతంలో సి .డి .పి నిధుల నుండి పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు రూ.5.00.000 లక్షలు మంజూరి చేయగా కమ్యూనిటీ హాల్ ఫిల్లర్ల వరకు మాత్రమే నిర్మాణము జరిగి నిధులు కొరత కారణంగా అసంపూర్తిగా నిలిచినది కావున ఈ నిర్మాణము పూర్తి అవుటకు మరో 10.00.000 లక్షలు మంజూరి చేయగలరని గ్రామ సంఘం అధ్యక్షులు ధరణి మణికంఠ ఆచారి సంఘ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు వారి నివాసంలో వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు సానుకూలంగా స్పందించారు కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సే పూరి కనకాచారి,కోశాధికారి రంగు సదానందం, కార్యదర్శి శ్రీరామోజు వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## బాల్కొండ పట్టణ కాంగ్రెస్ యూత్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండల పట్టణ కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ యూత్ నాయకులు సన్నిత్ యాదవ్ కుటుంబాన్ని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ కుమార్ పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు కన్నుకు గాయం కావడం వల్ల బాల్కొండ మండల కేంద్రానికి ముత్యాల సునీల్ కుమార్ ప్రమాదానికి కారణాలు తెలుసుకొని జాగ్రత్తగా ఉండమని సూచించారు. ఇందులో బాల్కొండ పట్టణ అధ్యక్షులు కుందారపు శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యకులు చాట్ల నరేష్,డీసీసీ జిల్లా సెక్రటరీ లు మొహమ్మద్ యూనూస్, సంజయ్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గడ్డం రవి,మండల కార్యదర్శులు పుల్లాయి నవీన్ కుమార్,మార పురుషోత్తం,పిట్ల దయాకర్,బండి మల్లేష్ బాల్కొండ ఉపసర్పంచ్ గాండ్ల రాజేందర్, మర్కజ్ కమిటీ అధ్యక్షులు మజరొద్దీన్,మాజీ ఉప సర్పంచ్ వాహబ్,అన్వర్,ఆరెపల్లి గంగాధర్,లోచారం వినేష్,షేరు, నుజ్జు,ఆరిఫ్,మేక నాగేష్,మేక సతీష్,గడ్డం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మలు అన్ని రంగాలలో రాణించాలి



**మహేశ్వరం, అక్టోబర్ 4, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** విశ్వకర్మలు అన్ని రంగాలలో రాణించాలని వక్తలు అన్నారు. ఆదివారం మహేశ్వరం గ్రామంలోని శ్రీ సంగమేశ్వర శివాలయం ప్రాంగణంలో గ్రామ పూర్వపు అధ్యక్షులు ముమ్మడి సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.విశ్వకర్మలు తరతరాలుగా కొనసాగిస్తున్న సంప్రదాయ వృత్తులు, కళలు, నైపుణ్యాలను కాపాడుకోవడంతో పాటు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవాలని సభ్యులు అభిప్రాయపడ్డారు.సంఘం ద్వారా విశ్వకర్మ కుటుంబాల సంక్షేమం, విద్య, ఉపాధి అవకాశాలు, వృత్తి పరిరక్షణతో పాటు అవసరమైన సందర్భాల్లో సభ్యులకు అండగా నిలిచేలా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.ముఖ్యంగా యువతలో తమ వృత్తి, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముమ్మడి విష్ణుమూర్తి చారి, ఉపాధ్యక్షుడిగా దార్ల రవి చారి, ప్రధాన కార్యదర్శిగా పులిగిల్ల బాలచారి, కోశాధికారిగా పెరికేటి నవీన్ చారి, ప్రచార కార్యదర్శిగా పులిగిల్ల చంద్రశేఖర చారి, తల్లోజు శ్రవణ్ చారి, గన్నోజు ప్రదీప్ చారిలను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా పులిగిల్ల సాల్వాచారి, రామబ్రహ్మణ చారి, బండారి నర్సింహా చారిలను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా సింగోజు రాఘవేంద్రచారి, పులిగిల్ల విక్రమ్ చారి, దార్ల ప్రవీణ్ చారి, తోట ఉదయ్ చారి, ప్రశాంత్ చారి, గన్నోజు సందీప్ చారిలను ఎన్నుకున్నారు.నూతనంగా ఏర్పడిన శ్రీ విశ్వకర్మ సంక్షేమ సంఘం గ్రామంలోని విశ్వకర్మ కుటుంబాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు. సంఘం ద్వారా సమాజంలోని ప్రతి కుటుంబానికి అండగా నిలిచి, విశ్వకర్మల హక్కులు, సంక్షేమం, వృత్తి అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

### దాంపూర్ కొత్తగూడెంలో

## నీటి సమస్యకు పరిష్కారం



**పోరు తెలంగాణ మంచిర్యాల, అక్టోబర్ 4 :** భీమారం మండలం దాంపూర్ గ్రామపంచాయతీలోని కొత్తగూడెంలో హ్యాండ్ బోర్ పంపుకు సర్పంచ్ చేగుండ కొమురయ్య మరమ్మత్తులు చేయించి నీటి సమస్యకు పరిష్కారం చూపాడు. గ్రామంలో విద్యుత్తు లేనప్పుడు నీటి సమస్య రాకుండా గ్రామంలోని కొత్తగూడెం, గొల్లవాడ లో బోర్ హ్యాండ్ పంపుకు కొత్త పైపులు వేసి మరమ్మత్తులు చేయించారు . గ్రామస్తులు సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమము లో ఉప సర్పంచ్ చిడం రామక్క, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఏ జి టి ఎస్ సంగారెడ్డి

## జిల్లా అధ్యక్షుడికి సన్మానం



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 04 :** ఏ జి టి ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గాండ్ల యువకిశోర్ కి, ఏ జి టి ఎస్ మేడ్చల్ అధ్యక్షుడు గుండ్ల శ్రీనివాస్, 985 / 2014 ఏ జి టి ఎస్ అఖిల గాండ్ల తేలుకుల తెలంగాణ రాష్ట్ర సంగం కమిటీ ఎలక్షన్లో ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు, మేడ్చల్ జిల్లా అఖిల గాండ్ల తేలికుల సంఘం తరఫున సన్మానం నిర్వహించారు,985/2014 ఎలక్షన్స్ నిర్వహించిన దానిలో ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి అధ్యక్షుడిగా ఆసోల్ల రాజేందర్, కోసరి సురేష్, పిల్లలమర్రి సురేష్ కుమార్, గాండ్ల యువకిశోర్, శ్రీమతి నిరోష, ఎం మధుకర్, శ్రీమతి అనంతలక్ష్మి, నేరమేట సుధాకర్, యోగి నారాయణ, బొల్లం విజయ్ కుమార్, పోతులూరి రామకృష్ణ పోతులూరి రామకృష్ణ, అబ్బా ఈశ్వర్ చరణ్, బొల్లు మురళీకృష్ణ, బొల్లం సత్తయ్య, కన్నం సత్యనారాయణ, సభ్యులకు,ఏ జి టి ఎస్ 985 / 2014 అనుబంధ సంఘం మైనటువంటి మేడ్చల్ అఖిల గాండ్ల తేలికల సంఘం అధ్యక్షుడు గుండ్ల శ్రీనివాస్ కమిటీ సభ్యులు అందరూ, సాలువాలు వేసి ఘనంగా వారిని సత్కరించారు.

## ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ జిల్లా నూతన కార్యవర్గం



**కొత్తగూడెం అక్టోబర్ 4 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ జాతీయ ఉపాధ్యక్షులు కాల్వ భాస్కరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రాద్రి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా బండి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొత్తపల్లి సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా గజ్జి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వాసుమల్ల సుందర్రావు, బండి నాగరాజు, బిల్లా సృజిత్, కార్యదర్శులుగా బండి నాగేశ్వరరావు, బండి రామచందర్, ఇస్సపల్లి నాగరాజు, కోశాధికారిగా వలమల్ల బాబురావులను నియమించారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు కాల్వ ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి జాతీయ ఉపాధ్యక్షులు కాల్వ భాస్కరరావు మాట్లాడుతూ సమాజంలో దళితులపై జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొని, వారి హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, సామాజిక సమానత్వం, న్యాయం కోసం నిరంతరం పోరాడాలని ఉద్బోధించారు. నూతన కార్యవర్గం కొత్తగూడెం జిల్లాలో ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయ సాధనకు కృషి చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

## గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండలం అక్టోబర్ 4 శానగొండ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రంగు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా జొంగోని వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రంగు రాజు గౌడ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, మార్క రాంప్రసాద్ గౌడ్, రంగు ఆనంద్ గౌడ్, రంగు శ్రావణ్ గౌడ్, రంగు రంజిత్ గౌడ్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు గౌడ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి సమష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### మూడు రోజులుగా విధుల బహిష్కరణ, సమ్మె....



**పోరు తెలంగాణ అక్టోబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ డిమాండ్ చేశారు. బకాయి ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని, కార్మికులందరికీ సమాన వేతనాలివ్వాలని కోరుతూ కార్మికులు మూడు రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.గత ఏడాది కార్మికులు ఆందోళన చేసినప్పుడు జిల్లా అధికారి స్వయంగా వచ్చి, కొంత సమయం ఇస్తే సమస్యలు పరిష్కరిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చారని, ఏడాది గడిచినా అమలు కాలేదని తెలిపారు. అధికారులు కార్మికుల పక్షాన ఉన్నారా, కాంట్రాక్టర్‌తో కుమ్మక్కయ్యారా అని ప్రశ్నించారు. కార్మికుల వైపే ఉన్నామని నిరూపించుకోవాలంటే వెంటనే చొరవ తీసుకోవాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించకుండా కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు.

## చేవెళ్ల డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

### లుంబిని దీక్ష భూమిలో 59 ఎస్సీ కులాల రౌండ్ టేబుల్....



**పోరు తెలంగాణ అక్టోబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లుంబిని దీక్ష భూమిలో ఆదివారం 59 ఎస్సీ కులాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎస్సీ, ఎస్టీ చేవెళ్ల డిక్లరేషన్‌లోని 12 హామీలను వెంటనే అమలు చేయాలని ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జాడి దిలీప్ కుమార్ డిమాండ్ చేశారు. జనాభా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను 20 శాతానికి పెంచాలని, ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఎస్సీలకే వినియోగించాలని కోరారు. అంబేద్కర్ అభయ హస్తం కింద అర్హులైన ఒక్కొక్కరికి స్వయం ఉపాధికి రూ. 1.20 లక్షలు ఇవ్వాలన్నారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సందీప్, ప్రతి గ్రామంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, అంబేద్కర్ భవనం నిర్మించాలని కోరారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్, ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసులతో సమానంగా ఎస్సీలకు హక్కులు కల్పించాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని, విద్య, వైద్యం, న్యాయం ఉచితంగా అందించాలని, భూమి లేని పేద ఎస్సీలకు మూడెకరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 29న లుంబిని దీక్ష భూమిలో జరిగే 70వ దమ్మ చక్ర పరివర్తన్ దివస్‌కు జిల్లాలోని బౌద్ధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అశోక్ మహుల్కర్ కోరారు. అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్‌లో ప్రతి ఒక్కరూ చేరి శిక్షణ పొందాలని, "పే బ్యాక్ టు సొసైటీ" స్ఫూర్తితో తన, మన, ధనాలతో సహకరించాలని పిలుపునిచ్చారు.

## వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా మధుసూదన్,ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ....




**పోరు తెలంగాణ అక్టోబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెబ్బెనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. పరిశీలకులుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రేనీ రాజయ్య, ప్రధాన కార్యదర్శి బెల్లం శ్రీనివాస్ వ్యవహరించారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడు చకిలం మధుసూదన్ (సిర్పూర్ (టి) ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల)ప్రధాన కార్యదర్శి ఎర్ర సత్యనారాయణ (రెబ్బెన జెడ్పీ ఉన్నత పాఠశాల) కోశాధికారి ప్రవీణ్ (ఆసిఫాబాద్ జనక్‌పూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల)అధ్యక్షుడు బి. మీనారెడ్డి (ఆసిఫాబాద్ బాలికల స్పోర్ట్స్ స్కూల్)సహాధ్యక్షుడు ఆత్రం కృష్ణమూర్తి (బంబారా ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల మహిళా అధ్యక్షురాలు జె. ఇందిర (కాగజ్‌నగర్ పెట్రోల్ పంప్ జెడ్పీ ఉన్నత పాఠశాల) తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అధ్యక్షుడు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ కృతజ్ఞతలు చెప్పారు. జిల్లాలో వ్యాయామ విద్య అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి కలిసికట్టుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా అధ్యక్షుడు నరేందర్ గౌడ్, రాష్ట్ర కోశాధికారి సక్రు నాయక్, జిల్లాలోని వివిధ మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### వివిధ విభాగాల వైద్యుల సేవలు....



**పోరు తెలంగాణ అక్టోబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలో మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అగ్రేసేన్ భవన్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డీఎస్పీ వహీదుద్దీన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన శిబిరంలో మంచిర్యాలకు చెందిన మెడిలైఫ్ ఎండీ ఫిజీషియన్ డా. చేతన్ చౌహాన్ ఆధ్వర్యంలోని వైద్య బృందం ప్రజలకు ఉచితంగా సేవలందించింది. కార్డియాలజీ డా. సురేంద్ర, పల్మనాలజీ డా. కుమారస్వామి కౌటం, యూరాలజీ డా. అభినయ్ కుమార్, ఆర్థోపెడిక్స్ డా. శ్రీధర్, గైనకాలజీ డా. ప్రసన్నకుమారి, జనరల్ సర్జరీ డా. చంద్రబోస్, రేడియాలజీ డా. ఎస్. శ్రీనివాస్, డెంటల్ డా. స్వప్నిక తదితర వైద్యులు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, వ్యాపారులు చిలువేరు సత్యనారాయణ, మర్చంట్ తదితరులు పాల్గొన్నారు.

## సహారా సంస్థ యొక్క సమస్యలను సత్వరంగా పరిష్కరించడం లో భాగంగా కామారెడ్డిలో సహారా బాధితుల సంక్షేమ సంఘం ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4:(పోరు తెలంగాణ న్యూస్:) :** స్థానిక గాంధీనగర్ ఆర్య వైశ్య భవనంలో తెలంగాణ సహారా బాధితుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల బాలయ్య గారు మరియు ముఖ్య సలహాదారు వేలుపుల బాలరాజు గారి ఆధ్వర్యంలో కామారెడ్డి సహారా బాధితుల సంక్షేమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. సంఘం పదవులకు ఎన్నికైన వారు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

అధ్యక్షులు: తృప్తి అనిల్
ప్రధాన కార్యదర్శి: వెన్ను పూర్ణచందర్
కోషాధికారి: అంకం బాలరాజ్
ఉపాధ్యక్షులు: ఈ అశోక్, చింతల రాజేష్, వంగల తులసిదాస్
మహిళా అధ్యక్షులు: విజయ
సహాయ కార్యదర్శులు: ఎం సత్యనారాయణ, మాధవ రెడ్డి, పబ్బ కిరణ్, రాజలింగం
ఆర్గనైజింగ్ సెక్రెటరీ: ఏ అశోక్

కార్యవర్గ సభ్యులు: కొండ భూమయ్య, సిద్ధా గౌడ్ వడ్ల బాలయ్య మాట్లాడుతూ దేశంలోని 13 కోట్ల ఖాతాదారులు మరియు 12 లక్షల కార్యకర్తల సహారా కో ఆపరేటివ్ సంస్థ లో చిక్కుకుపోయిన తమ పెట్టుబడులను రాబట్టడం కోసం మన ఉద్యమాన్ని ఉదృతం చేయవలసిన అవసరం ఆసన్నమైందని అందుకే ప్రతి ఒక్కరు ఉద్యమం పాల్గొని తమ సమస్యలకు పరిష్కారం వచ్చేవరకు మన పోరాటం కొనసాగించాలి అని పిలుపునిచ్చారు అదేవిధంగా సంఘ రాష్ట్ర ముఖ్య సలహా దారులు వేల్పుల బాలరాజు కేంద్ర ప్రభుత్వం వెంటనే సహారా ఆస్తులను జప్తు చేసి ఖాతాదారులకు సత్వరమే చెల్లింపులు చేయాలని సుప్రీం కోర్టు లో సహారా తీర్పుల విచారణ వేగవంతం చేసి ఖాతాదారులకు న్యాయం జరిగే విధంగా వెంటనే తీర్పులు ఇవ్వాలని వేడుకొన్నారు.

## వరకట్నం కేసు బెంగతో అత్త గుండెపోటుతో మృతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (పోరు తెలంగాణ న్యూస్ :** అత్తకుకోడలు రేణుక పెట్టిన వరకట్నం కేసు భరించలేక గుండెపోటుతో అత్త రామవ్వ మృతి,కామారెడ్డి పట్టణం బేడ బుడగ జంగం కాలానికి చెందిన కళ్లెం రామవ్వ గుండె పోటుతో మృతి. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 20 వ వార్డు బేడ బుడగ జంగం కాలానికి చెందిన కళ్లెం రామవ్వ నిన్న రాత్రి హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందింది. ఈ సందర్భంగా భర్త కళ్లెం నర్సింలు, కొడుకు లక్ష్మీ నర్సింలు, కళ్లెం అంజలి, కోదండమ్ క్రాంతి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం దుబ్బాక గ్రామానికి చెందిన నీరు రేణుకతో కళ్లెం లక్ష్మీ నర్సింలుతో వివాహం జరిగిందని తెలిపారు. పెళ్లి జరిగిన తర్వాత సంవత్సరం నుండి వారికి గొడవలు కావడం జరిగిందని తెలిపారు, గొడవలు కావడంతో కోడలు రేణుక దుబ్బాక పోలీస్ స్టేషన్లో వరకట్నం కేసు పెట్టడం జరిగిందని , అప్పటినుండి ఇప్పటివరకు చాలా ఇబ్బందులకు గురిచేస్తుందని, కోడలుకు కొడుకు కొరకు ఆస్తి కావాలంటే కూడా 50 గజాల స్థలం కూడా రాయించడం జరిగిందని, కోడలు రేణుక, అత్త మామ నూనె నర్సింలు, లచ్చవ్వ పెట్టిన బాధలు భరించలేక మృతి చెందిందని, రేపు కోర్టులో హాజరు కాకపోతే జైలుకు పంపుతారని ఫోన్ రావడంతో నిన్న రాత్రి హార్ట్ స్ట్రోక్ తో చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి అధికారులు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## అటవి శాఖ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలో విద్యార్థుల ఉత్సాహం



**పోరు తెలంగాణ అక్టోబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** సిర్పూర్(టి) మండలంలో జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా సిర్పూర్(టి) ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణం, వన్యప్రాణుల పరిరక్షణపై చిత్రాలు వేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన పెంపొందించాలని అన్నారు. జీవులన్నింటినీ సమానంగా చూడాలనే భావనను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రవీనా, అరుణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి సప్తగిరి కాలనీలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమాజ సంబంధాల కార్యక్రమం



**పోరు తెలంగాణ న్యూస్// పెద్ద పల్లి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి సప్తగిరి కాలనీలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సమాజ సంబంధాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు కాలనీలోని ఇళ్లను తనిఖీ చేసి నివాసితుల వివరాలను పరిశీలించడంతో పాటు, మాదకద్రవ్యాల గుర్తింపు కుక్కల విభాగం సహాయంతో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై కాలనీ వాసులతో మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు పోలీసులు చేపడుతున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో భాగంగా పోలీసులు 65 ద్విచక్ర,నాలుగు చక్ర వాహనాలు మరియు 6 ఆటోలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన ధ్రువ పత్రాలను పరిశీలించారు.సరైన ధ్రువపత్రాలు లేని 15 వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంబంధిత వాహనదారులు సరైన ధ్రువపత్రాలను సమర్పించిన అనంతరం నిబంధనల ప్రకారం వాహనాలను అప్పగిస్తామని, ధ్రువపత్రాలు సమర్పించని పక్షంలో చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ, పిల్లలు మొబైల్ ఫోన్లను వినియోగించే విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పిల్లలు తల్లిదండ్రులకు తెలియకుండా మొబైల్ ఫోన్లకు తాళాలు ఏర్పాటు చేసుకోవడం,ప్రత్యేక గదుల్లోకి వెళ్లి ఎక్కువ సమయం ఫోన్‌లో మాట్లాడటం, సామాజిక మాధ్యమాల్లోని దృశ్యాలను లేదా ఇతర అంతర్జాల విషయాలను అధికంగా వీక్షించడం వంటి అంశాలపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని తెలిపారు.పిల్లల అంతర్జాల వినియోగాన్ని బాధ్యతాయుతంగా పర్యవేక్షిస్తూ,వారికి అంతర్జాల భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. కాలనీలో లేదా పరిసర ప్రాంతాల్లో గంజాయి, మాదకద్రవ్యాలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు అనుమానం కలిగితే ప్రజలు భయపడకుండా వెంటనే 112కు సమాచారం అందించాలని ఏసీపీ కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకుండా, వాటి నియంత్రణలో పోలీసులకు సహకరించాలని ప్రజలకు సూచించారు. ఇళ్లను అద్దెకు ఇచ్చే యజమానులు అద్దె దారుల పూర్తి వివరాలను సేకరించి నమోదు చేసుకోవాలని ఏసీపీ సూచించారు.వారి గుర్తింపు పత్రాలను పరిశీలించడంతో పాటు,వృత్తి, స్వస్థలం తదితర వివరాలను తెలుసుకుని రికార్డుగా ఉంచుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. నంబర్ ప్లేట్స్ లేకుండా లేదా అనుమానాస్పదంగా వాహనాలపై సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అయితే వారితో వాగ్వాదానికి దిగకుండా,వారు ఎవరిని కలవడానికి వచ్చారు,ఏ పని కోసం వచ్చారు, వాహనానికి నంబర్ ప్లేట్ ఎందుకు లేదనే విషయాలను గమనించి, అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ-చలాన్లు లేదా ఇతర రహదారి ఉల్లంఘనలపై జరిమానాలు పడుతున్నాయనే కారణంతో వాహనాలకు నంబర్ ప్లేట్లు తొలగించి తిరగడం చట్టవిరుద్ధమని ఏసీపీ స్పష్టం చేశారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని సూచించారు. రహదారి నిబంధనలు పాటిస్తే జరిమానాల గురించి భయపడాల్సిన అవసరం ఉండదని తెలిపారు. కాలనీలో ప్రజల స్వీయ రక్షణ మరియు నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు పోలీసులతో ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా అక్రమ కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు మనోహర్, సంధ్యారాణి, రాజశేఖర్,అనూష, ఎన్‌టీపీసీ ఎస్ఐ వెంకట్,రామగుండం ఎస్ఐ హరీశేఖర్, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్,కార్పొరేటర్ గడ్డం శ్రీనివాస్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు



పల్లెటూరు అంటేనే ప్రకృతి సోయగాలు, అందమైన జీవితం, ఆనందాయక జీవనం, పరస్పర సహకారం, స్నేహబంధాలకు నిలయం. గడిచిన తరాల పల్లె ప్రజలు భేదాభిప్రాయాల కంటే బంధాలు, బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు. కానీ, రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది. కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు, ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది. ప్రతి ఎన్నికతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు. ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం.. మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం. కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి పల్లె రాజకీయాలు. చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు, ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి. పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు, అతని కింద చిన్న నాయకులు.. వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు.. వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ కక్షలు పెరుగుతున్నాయి. ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు, పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.. 'మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపోతున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం.. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం.. గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం.. వృద్ధులకు గౌరవం లభించడం.. ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం. ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి. రాజకీయాలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది. కానీ, అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు. అందుకే పల్లె ప్రజలు విచక్షణతో మెలగాలి. పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు. కానీ, గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్షలతో జీవిస్తుంటారు. ఇలా పగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి.. పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

# పరీక్ష రాసి వస్తుండగా ప్రమాదం అక్కాచెల్లెలు మృతి



కల్వర్టును ఢీకొన్న కారు..ఇద్దరు అక్కడికక్కడే మృత్యువాత

జక్రాన్‌పల్లి మండల అర్గుల్ శివారులో ఘటన

మృతుల స్వస్థలం నిర్మల్ జిల్లా పెంబి మండల లోతర్య తండా

జక్రాన్‌పల్లి, మే 2 : ఎంసెట్ రాసి తిరిగి కారులో వస్తుండగా జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కాచెల్లెలు మృత్యువాత పడ్డారు. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో దవాఖానకు తరలించారు. మృతులు నిర్మల్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. జక్రాన్‌పల్లి ఎస్సై రహమాన్ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని లోతర్య తండాకు చెందిన బానోవత్ అశ్విని (19), బానోవత్ మంజుల(17) అక్కచెల్లెళ్లు. వీరు హైదరాబాద్‌లో ఎంసెట్ రాయడానికి కారులో వెళ్లారు. పరీక్ష రాసి తిరిగి కారులో వస్తుండగా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ శివారులో జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అశ్విని, మంజుల ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. డ్రైవర్ జాదవర్ హంసరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంవల్లే కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు పేర్కొన్నారు.

## ధర్మపురి లోని పలు కార్యక్రమంలో

# పాల్గొన్న మంత్రి అడ్లూరీ లక్ష్మణ్





**పోరు తెలంగాణ న్యూస్// జగిత్యాల/ధర్మపురి :** ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దర్శించుకొని అనంతరం ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం నిర్మాణ పనులు పరిశీలించారు అదేవిధంగా మాజీ మంత్రికీర్తిశేషులు జువాడి రత్నాకర్ రావు 99వ జయంతిలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు

# వీని తలపండు పలుగ



నిన్నటి రోజు హైవేకి కిలోమీటర్ దూరంలో ఉన్న. నీరు లేక ఎండిన మా వరి చేను కోసి పశువులకు మేత వేద్దామని సైకిల్ తీసుకొని బయల్దేరిన. కొద్ది దూరం పోయినంక దారంతా ఎర్ర మందారం కలిపి కల్లాపి జల్లినట్టు ఉంది తారు రోడ్డు. కాస్త దూరంలో నడి రోడ్డు మీద నడి వయస్కుడు ఒకరు, వచ్చే పోయే బండ్లకు దారి చూపిస్తూ ఉసురుమంటూ ఏడుస్తున్నాడు. రోడ్డుకు అడ్డంగా పుచ్చకాయల బండి బోర్లాపడి పచ్చెలు పచ్చెలుగా పగిలి ఉన్నాయి. ఆ వ్యక్తి పగలని పుచ్చకాయలు చేతిలోకి తీసుకొని 'వీని తలపండు పలుగ, నా తల పలిగినా బాగుండు ఈ పుచ్చ పండు లెక్క..' అని మిగిలిన కాయలు తీసి నేలకేసి కొడుతున్నాడు. నాకర్థమైంది. నేను సాగు చేసేవాణ్ని. మద్దతు ధర రాక మండుటెండలో తనలో మంటను పగులుతున్న పుచ్చ నీళ్లతో కడుక్కుంటున్నాడు. మార్కెట్లో ఆరు రూపాయలకు ఒక కాయ. అదే బయట అరువై రూపాయలు. పండించిన కాయలకు ప్రతిఫలం ఇవ్వలేని చేతకాని ప్రభుత్వాలు ఉన్నంతవరకు ఇలా వ్యవసాయం చేసేవాడు నడిరోడ్డు మీద తలలు బాదుకొని చావాల్సిందేనా? కడుపునకు అన్నం పెట్టేవాడిని అన్నిరకాలుగా ఆదుకోండి. వాడు దేశ ప్రజల కడుపు నింపుతాడు. కోట్లు కూడబెట్టడానికి వ్యవసాయం ఎవడూ చేయడు. వాడో బుక్క తిని మిగిలింది పది మందికి పెట్టాలని కోరుకుంటాడు. అందులో వాని శ్రమకు తగ్గ ప్రతిఫలం లభిస్తే సంతోషిస్తాడు. అయినా ఎవుసం అంటే ప్రతిఫలం ఆశించని ఉద్యోగం. పిల్లలను సాకడం భూమిని సాగు చేయడం రెండూ ఒకటే. ఏ టైముకి ఏం జరుగుతుందో తెలియదు. అన్నీ బాగుండి పంటతో మార్కెట్లోకి అడుగుపెట్టిన తర్వాత, పండబెట్టి పంచనామా చేసి మళ్లీ జీవితంలో పొలంలో అడుగుపెట్టకుండా చేసే డాక్టర్లు ఎదురుచూస్తుంటారు. నా రాతలో ఈ కోత తప్పదని భరించి శవం మాదిరి లేచి నడ్సుకుంటూ ఇలా నడిరోడ్డు మీద వాని తలను పగలకొట్టుకుంటూ శవయాత్ర పయనాన్నీ మహాప్రస్థానం వరకు గొప్పగా తీసుకువెళ్లే ప్రభుత్వాలకు ఆశీర్వచనాలు ఇస్తూ కనుమరుగైపోతాడు 'వీని తలపండు పలుగ' వ్యాట్ల యాకయ్య, 9701201014

# ఆత్మగౌరవం అందరికీ ఉంటుంది!



నాలుగు దశాబ్దాల కింద ఎన్టీఆర్ తెలుగు వాడి ఆత్మగౌరవం గురించి ఎలుగెత్తి చాటారు. అందరూ భేష్ అన్నారు. అన్నకు అధికారం కట్టబెట్టారు. గతాన్ని వర్తమానంలో ఇప్పటికీ కొందరు గుర్తుచేస్తూ ఉంటారు. ఈ విషయంలో తొలి స్థానంలో మీడియా ఉంటుంది. కొన్ని టీవీలు, పత్రికలు సమయం చిక్కిన ప్రతీ సందర్భంలో ఆత్మగౌరవం గురించి చాలా లోతుగా విశ్లేషణ చేస్తాయి. ఇంకా టీడీపీ విషయంలో ఆ పార్టీ కార్యక్రమాల విషయంలో తెలుగు వారికి అది చేసిన మేలు గురించి గొంతు చించుకొని దిక్కులు పిక్కటిల్లేలా చెప్తున్నాయి కొన్ని మీడియా సంస్థలు. కానీ, ఎందుకో తెలంగాణ విషయంలో దానికి భిన్నంగా వ్యవహరిస్తాయి. తెలుగు వాడి ఆత్మగౌరవంలో తెలంగాణకు స్థానం లేదా? అస్సలు ఆ విషయం గురించి సోయి ఎందుకు ఉండటం లేదు? అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా అంతే. ఈ భిన్న ధోరణి ఎందువల్ల వచ్చింది? వీటికి గల కారణాలేమిటనే విషయాలను లోతుగా చర్చించాలి. తరచిచూడాలి. ఈ విషయం గురించి విశ్లేషణ ఇప్పుడే ఎందుకు చేయాలి? అనే సందేహం సహజంగానే వస్తుంది. దానికి కారణం లేకపోలేదు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ, సందర్భాలే దీనికి నేపథ్యం. తెలుగు నేలపై బీఆర్ఎస్ (టీఆర్ఎస్) సరికొత్త చరిత్రను రికార్డు చేసింది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దశ దిశలా చాటిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ స్థానం ప్రత్యేకమైనది. ఉద్యమ పార్టీ ఆవిర్భవించిన అనంతరం ఎందరినో భాగస్వాములను చేసి అసాధ్యమనుకున్న స్వరాష్ట్ర కాంక్షను సుసాధ్యం చేసి స్వయం పాలనను సాధించింది, చూపించింది. తెలంగాణ ఇప్పట్లో తేలేదీ కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాదనుకున్న వాళ్ల అనుమానాలు పటాపంచలు చేసింది. దశాబ్దాల కలను నిజం చేసింది. అంతేకాదు, తెలంగాణ ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పునకు పునాదులు వేసింది. అలాంటి పార్టీ 24 వసంతాలు పూర్తిచేసుకొని 25వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా రజతోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో మీడియా ఏం చేసింది? ఈ పార్టీ గురించి, ఈ పార్టీ చారిత్రకాంశాల గురించిన చర్చోపచర్చలు టీవీల్లో ఎందుకు లేవు? పత్రికల్లో మూడురోజుల పాటు ఓ పేజీ కేటాయించి అచ్చేసిన పరిస్థితి తెలుగు ప్రధాన స్రవంతి పత్రికల్లో ఎందుకు రాలేదు? యూట్యూబ్‌లలో పచ్చుళ్ల పంచాయితీల గురించి, ఏపీలో జరుగుతున్న గ్రామ పంచాయితీ స్వల్ప ఘర్షణలకు ఇచ్చిన ప్రాధాన్యం తెలంగాణ రాజకీయ పార్టీకి ఎందుకివ్వలేదు? ఇవ్వడానికి వారికి మనస్సు ఎందుకు అంగీకరించలేదు? ప్రస్తుతం ఈ ప్రశ్నలు తెలంగాణ సమాజంలో తలెత్తుతున్నాయి. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి అస్సలు విలువే లేదని కొన్ని మీడియా సంస్థల వాళ్లు భావించినట్టున్నారు. తెలంగాణ అంటే తమ దృష్టిలో వలస ప్రాంతం అనే భావనలో నుంచి ఇంకా వారు బయటకు రానట్టే ఉన్నారు. హైదరాబాద్ కేంద్రంగానే ప్రధాన స్రవంతి మీడియా నడుస్తున్నది. సీమాంధ్రకు సంబంధించిన మీడియా హడావుడే ఇప్పటికీ ఎక్కువగా ఉంటుంది. సదరు మీడియా సంస్థలకు, బీఆర్ఎస్ ప్రధాన కార్యాలయానికి పెద్ద దూరం కూడా ఏమీ లేదు. అయినా, ఈ ప్రాంతంలో జరుగుతున్న రజతోత్సవ వేడుకల హడావుడి గురించిన అలికిడి వీళ్ల చెవులకు విన్పించినట్టు లేదు. వినాలని కూడా వారు అనుకున్నట్టు లేదు. తెలుగు వారందరూ ఒక్కటే అనుకున్నప్పుడు, తెలంగాణ ప్రజలంతా సమానంగా ఎదగాలని కోరుకున్నప్పుడు తెలంగాణ అస్తిత్వపు నమూనా అయినా బీఆర్ఎస్ గురించి, చరిత్రలో అది పోషించిన పాత్ర గురించిన చర్చలు టీవీల్లో ఎందుకు రాలేదు. పత్రికల్లో ఆయా రంగాల నిపుణుల చేత వ్యాసాలు ఎందుకు రాయించలేదు. అంటే తాము పట్టించుకోదలచుకోలేదు.

## విమానాలు నడిపే పైలట్లకు జీతం ఎంత ఉంటుంది..?

### శాలరీతో పాటు ఈ ప్రయోజనాలు కూడా



కమర్షియల్ పైలట్, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పైలట్ జీతాలు విభిన్నంగా ఉంటాయి. కమర్షియల్ పైలట్ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తిరిగే విమానాలకు పైలట్‌గా బాధ్యతలు నిర్వరిస్తారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పైలట్ ఎయిర్ ఫోర్స్ విమానాలకు పైలట్‌గా వ్యవహరిస్తారు. ఎవరికి ఎంత జీతం ఉంటుందంటే..?

ప్రస్తుతం తక్కువ ధరకే విమానయాన సంస్థలు ఫ్లైట్‌లో ఒక నగరం నుంచి మరో నగరానికి ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. దీంతో సామాన్యులకు కూడా విమాన ప్రయాణం అందుబాటులోకి వస్తోంది. కొన్ని సంస్థలు ప్రత్యేక ఆఫర్లు కూడా ప్రకటిస్తూ తక్కువ ధరకు ఫ్లైట్ జర్నీని అందిస్తున్నాయి. దీంతో సంపన్నులే కాకుండా సామాన్యులు కూడా ఫ్లైట్ జర్నీని ఉపయోగించుకుంటున్నారు. ఫ్లైట్ జర్నీకి సంబంధించి అనేక ప్రశ్నలు వస్తుంటాయి.

1 / 5

ముఖ్యంగా ఫ్లైట్ నడిపే పైలట్లకు ఎంత జీతం ఉంటుందనేది తెలుసుకునేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తూ ఉంటారు. ప్రయాణికుల విమానాలు నడిపే పైలట్లకు ఒకలా జీతంటే.. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో పైలెట్‌గా విధులు నిర్వర్తించేవారికి జీతం భిన్నంగా ఉంటుంది. ప్రయాణికుల విమానాలు నడిపేవారికి కమర్షియల్ పైలట్ అంటారు. వీరికి వారి పనిచేసే సంస్థను బట్టి జీతాలు మారుతూ ఉంటాయి.

2 / 5

కమర్షియల్ పైలట్లకు వారి పనిచేసే సంస్థలు, అనుభవం, హోదా, ఫ్లయింగ్ గంటలను బట్టి జీతం అనేది ఉంటుంది. ఎయిర్ ఇండియాలో ప్రారంభ స్థాయి పైలట్ జీతం నెలకు రూ.1.67 లక్షలుగా ఉంది. అనుభవం కలిగి వారికి నెలకు రూ.5.56 లక్షలుగా ఉంది. జీతంతో పాటు వారికి బీమా, ఫుడ్ లాంటి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంటాయి.

3 / 5

ఇక ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో పైలట్‌కు అనుభవం, వారి హోదాను బట్టి జీతం ఉంటుంది. సీనియర్ స్థాయి పైలట్‌కు ఏడాదికి రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఉంటుంది. అనుభవం, హోదా పెరిగే కొద్ది జీతం కూడా పెరుగుతూ ఉంటుంది. ఇక శాలరీతో పాటు వసతి, ఫుడ్ వంటి సౌకర్యాలు ఉంటాయి.

4 / 5

కమర్షియల్ పైలట్ అవ్వాలంటే ఇంటర్‌లో ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ చదివి ఉండాలి. పైలట్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణ పొంది ఉండాలి. పైలట్ అయ్యేందుకు నిర్దేశించిన ఫ్లయింగ్ గంటలను పూర్తి చేసి ఉండాలి. డీజీసీఏ నుంచి పైలట్ లైసెన్స్ పొంది ఉండాలి. రాత పరీక్షలు, మెడికల్ టెస్టులు నిర్వహిస్తారు. తొలుత ఫస్ట్ ఆఫీసర్‌గా పోస్టింగ్ ఇస్తారు. ఆ తర్వాత కెప్టెన్ స్థాయి వరకు ఎదగొచ్చు

## బంగారం కొనాలనుకునేవారికి

### శుభవార్త ధరలు భారీగా పతనం ఎంతంటే..?



గోల్డ్ ప్రియులకు గుడ్ న్యూస్. బంగారం ధరలు భారీగా పడిపోతున్నాయి. గత రెండు వారాలుగా ధరలు కుప్పకూలుతున్నాయి. దీంతో కొనుగోలుచేసేవారు ఊరట చెందుతున్నారు. డాలర్ బలపడటం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు తగ్గడం, ఫెడ్ వడ్డీ రేట్లను పెంచిన క్రమంలో పసిడి ధరలు పడిపోతూ వస్తున్నాయి.

బంగారం కొనుగోలుచేసేవారికి గుడ్ నరీ?్యస్. గత వారం రోజుల్లో పసిడి ధరలు భారీగా పతనమయ్యాయి. ఊహించని స్థాయిలో ధరలు కుప్పకూలాయి. గత వారంగా ధరలు పడిపోతుండటంతో కొనుగోలు చేసేవారు ఊరట చెందుతున్నారు. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 3 వరకు వారం రోజుల్లో ధరలు ఎంత తగ్గాయి..? ఏయే నగరాల్లో? ఎలా ఉన్నాయి? అనేది చూద్దాం.

1 / 5

సెప్టెంబర్ 27వ తేదీన హైదరాబాద్‌లో 10 గ్రాములు 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,680 వద్ద ఉండగా.. అక్టోబర్ 3వ తేదీ నాటికి రూ.1,49,180కి చేరుకున్నాయి. వారం రోజుల్లో ఏకంగా రూ.3500 వరకు గోల్డ్ రేట్లు తగ్గాయని చెప్పవచ్చు. ఇక 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు సెప్టెంబర్ 27న రూ.1,39,950 వద్ద ఉండగా.. అక్టోబర్ 3 నాటికి రూ.1,36,750కి చేరుకున్నాయి.

2 / 5

22 క్యారెట్ల బంగారంపై వారం రోజుల్లో రూ.3200 తగ్గిందని చెప్పవచ్చు. విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,52,830 వద్ద నుంచి రూ.1,49,180కి తగ్గాయి. రూ.3550 మేర ధర తగ్గింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.3200 తగ్గింది.

3 / 5

చెన్నైలో సెప్టెంబర్ 27న 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,730 వద్ద ఉండగా.. అక్టోబర్ 3 నాటికి రూ.1,49,330కి చేరుకున్నాయి. అంటే రూ.3400 తగ్గిందని చెప్పవచ్చు. ఇక 22 క్యారెట్ల రేటు రూ.1.40 లక్షల నుంచి రూ.1,36,750కి చేరుకున్నాయి. అంటే రూ.3250 తగ్గింది

4 / 5

వెండి ధరల విషయానికొస్తే.. ఇవి కూడా వారం రోజుల్లో క్రాష్ అయ్యాయి. సెప్టెంబర్ 27న కిలో వెండి ధర రూ.2.50 లక్షలుగా ఉండగా.. అక్టోబర్ 3 నాటికి రూ.2.45 లక్షలకు చేరుకున్నాయి. అంటే రూ.5 వేల మేర తగ్గాయని చెప్పవచ్చు. పండుగల సీజన్‌లో ధరలు తగ్గడం శుభవార్తగా చెప్పవచ్చు

## జస్ట్ రూ.1 చెల్లిస్తే చాలు అన్‌లిమిటెడ్

### కాల్స్, ఇంటర్నెట్ సౌకర్యం పండుగ ఆఫర్ వచ్చేసింది




బీఎస్ఎన్ఎల్ మరో భారీ బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. అదే రూ.1కే ఫ్రీడమ్ ఆఫర్. ఇందులో భాగంగా రూ.1కే సిమ్ కార్డు పొందవచ్చు. అంతేకాకుండా అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు ఇంటర్నెట్ సౌకర్యం కూడా పొందవచ్చు. కొత్తగా బీఎస్ఎన్ఎల్‌లోకి మారేవారికి ఈ ఆఫర్ వర్తిస్తుంది. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (దీూచీూ) భారీ శుభవార్త అందించింది. ఫ్రీడమ్ 2.0 పేరుతో సరికొత్త భారీ బంపర్ ఆఫర్‌ను బీఎస్ఎన్ఎల్ తీసుకొచ్చింది. బీఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ 2.0 పేరుతో ఈ ఆఫర్ లాంచ్ చేసింది. కేవలం అక్టోబర్ 12వ తేదీ వరకు మాత్రమే ఇది అందుబాటులోకి ఉంటుంది. అప్పటిలోగా మీరు సిమ్ పొందితే ఈ ఆఫర్ వర్తిస్తుంది. ఈ ఆఫర్‌లో భాగంగా కేవలం రూ.1కే సిమ్ కార్డు అందిస్తున్న బీఎస్ఎన్ఎల్.. దానితో పాటు 24 రోజుల పాటు చెల్లుబాటు అయ్యే విధంగా ఉచిత అన్‌లిమిటెడ్ కాల్స్ అందిస్తోంది.

రూ.1కే అన్‌లిమిటెడ్ కాల్స్

అన్‌లిమిటెడ్ కాల్స్ దేశంలోని ఏ నెట్‌వర్క్‌కైనా చేసుకోవచ్చు. కొత్తగా వేరే నెట్‌వర్క్ నుంచి బీఎస్ఎన్‌లోకి మారేవారు, కొత్తగా సిమ్ తీసుకునేవారికి ఈ ఆఫర్ వర్తిస్తుంది. ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ సిమ్ ఉపయోగిస్తున్నవారికి ఈ ఆఫర్ వర్తించదు. కొత్త కస్టమర్లను తమ నెట్‌వర్క్ పరిధిలోకి తీసుకొచ్చేందుకు బీఎస్ఎన్ఎల్ ఈ ఆఫర్ తీసుకొచ్చింది. అలాగే ఉచిత కాల్స్‌తో పాటు రోజుకు 1 జీబీ హైస్పీడ్ ఇంటర్నెట్ కూడా ఈ ప్లాన్‌తో వస్తుంది. రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు కూడా చేసుకోవచ్చు. 24 రోజుల పాటు ఈ ప్లాన్ వ్యాలిడిటీ ఉంటుంది. అక్టోబర్ 12లోపు కొత్తగా సిమ్ కొనుగోలు చేసేవారికి లేదా బీఎస్ఎన్ఎల్‌లోకి పోర్ట్ అయ్యేవారికి ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఆ తర్వాత ఈ ఆఫర్ అందుబాటులో ఉండదు. మీ సమీపంలోని బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవా కేంద్రానికి వెళ్లి ఈ ఆఫర్ పొందవచ్చు. అలాగే గుర్తింపు పొందిన రిటైలర్ వద్ద కూడా అందుబాటులో ఉంటుంది. ఆధార్, మీ కేవైసీ వివరాలు అందిస్తే సిమ్ యాక్టివేట్ అవుతుంది. బీఎస్ఎన్ఎల్ టోల్ ఫ్రీ నంబర్ 1800- 180- 1503 లేదా బీఎస్ఎన్ఎల్ న్యూ సెల్ఫ్ కేర్ యాప్ ద్వారా మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు.

ఇంటర్నెట్ కూడా..

రూ.1కే సిమ్‌తో పాటు 24 రోజుల పాటు అన్‌లిమిటెడ్ కాల్స్, ఇంటర్నెట్ అంటే అత్యంత చవకైన ప్లాన్‌గా చెప్పవచ్చు. బీఎస్ఎన్ఎల్ కొత్త కస్టమర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇతర టెలికాం సంస్థలు రీఛార్జ్ ధరలను భారీగా పెంచేశాయి. కానీ బీఎస్ఎన్ఎల్ రీఛార్జ్ ధరలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో బీఎస్ఎన్ఎల్‌లోకి చాలామందికి మారేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

## ధర మారదు బరువు పెరగదు

### పార్లే-జి వేల కోట్ల లాభాల వెనుకున్న సీక్రెట్ ఇదే







గత ముప్పై ఏళ్లలో పెట్రోల్ నుంచి పాల వరకు అన్నింటి రేట్లు నాలుగైదు రెట్లు పెరిగిపోయాయి. కానీ ఇప్పటికీ కేవలం రూ.2, రూ.5 పెడితే కడుపు నింపే ఏకైక బ్రాండ్ ఏదైనా ఉందంటే అది పార్లే జి మాత్రమే. అసలు నిత్యావసరాల ధరలు ఇంతలా పెరిగినా.. పార్లే-జి ధర ఎందుకు పెరగలేదు? ధర పెంచకుండానే కంపెనీ వేల కోట్ల రూపాయల లాభాలను ఎలా గడిస్తోంది? ప్రపంచంలోనే అత్యధికంగా అమ్ముడయ్యే బిస్కెట్ వెనుక ఉన్న ఆ బిజినెస్ మ్యాజి తెలుసుకుందాం.. చాయ్ తాగే ప్రతి ఒక్కరికీ పార్లే-జి బిస్కెట్‌తో విడదీయరాని బంధం ఉంటుంది. దేశంలో పెట్రోల్, పాలు, నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకినా.. దశాబ్దాలుగా పెద్దగా ధర పెరగని ఏకైక వస్తువు పార్లే-జి. 1994 నుంచి పార్లేజీ బిస్కెట్ ధరలో మాత్రం పెద్దగా మార్పుల్లేవు. రూ.2, రూ.5 కే ఇప్పటికీ ఈ బిస్కెట్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. గోధుమలు, చక్కెర, నూనె ధరలు విపరీతంగా పెరిగినా పార్లే-జి ధర ఎందుకు పెరగలేదు? ధర పెంచకుండా కంపెనీ నష్టపోకుండా ఎలా నిలబడింది..? ప్రపంచంలోనే అత్యధికంగా అమ్ముడయ్యే బిస్కెట్ బ్రాండ్‌గా ఎదిగిన పార్లే-జి అమలు చేసిన జీనియస్ బిజినెస్ స్ట్రాటజీ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**శ్రింక్‌ఫ్లేషన్ మాయాజాలం..**

పార్లే-జి ధరను పెంచకుండా కంపెనీ ఉపయోగించిన అతిపెద్ద అస్త్రం శ్రింక్‌ఫ్లేషన్. అంటే ధరను అలాగే ఉంచి.. ప్యాకెట్ పరిమాణాన్ని క్రమంగా తగ్గించడం. 1994లో రూ.4 కు లభించే ప్యాకెట్ బరువు దాదాపు 100 గ్రాములు. ముడిసరుకుల ధరలు పెరిగేకొద్దీ కంపెనీ బిస్కెట్ ప్యాకెట్ ధరను పెంచలేదు. దానికి బదులుగా బరువును 92.5 గ్రాములకు, ఆ తర్వాత 82.5 గ్రాములకు, ఆపై 65 గ్రాములకు, ప్రస్తుతం దాదాపు 55 గ్రాములకు తగ్గించింది. సామాన్య ప్రజలు లేదా కూలీలు జేబులోంచి రూ.5 నాణెం తీసి బిస్కెట్ కొనే మానసిక స్థితిని కంపెనీ కాపాడుతూ వచ్చింది. గ్రాములు తగ్గిన విషయం కస్టమర్‌కు పెద్దగా భారంగా అనిపించదు.

**ఒకసారి రేటు పెంచి నేర్చుకున్న చేదు పాఠం..**

పార్లే కంపెనీ ఒకసారి రూ.5 ప్యాకెట్ ధరను రూ.5.50 లేదా రూ. 6 చేయడానికి ప్రయత్నించింది. ఆ సమయంలో అమ్మకాలు భారీగా పడిపోయాయి. భారతదేశంలో రూ.5 అనేది ఒక ఫిక్స్‌డ్ కాయిన్ కరెన్సీ. టీ కొట్టు దగ్గర చాయ్ తాగే వ్యక్తి జేబులోంచి చిల్లర తీసి రూ. 5 ఇచ్చి సులువుగా కొనేస్తాడు. అదే రూ. 6 చేస్తే చిల్లర సమస్య రావడం, ప్రత్యామ్నాయ బ్రాండ్ల వైపు జనం చూడటం మొదలైంది. దీంతో భారతీయుల కొనుగోలు మనస్తత్వాన్ని అర్థం చేసుకున్న కంపెనీ.. “ధరను మార్చకూడదు, బరువునే సర్దుబాటు చేయాలి” అనే నిర్ణయానికి కట్టుబడింది.

**లాభం తక్కువ.. అమ్మకాలు భారీ**

పార్లే-జి ప్రతి ప్యాకెట్‌పై వచ్చే లాభం పైసల్లోనే ఉంటుంది. కానీ కంపెనీ బలమంతా భారీ అమ్మకాల పైనే ఆధారపడి ఉంది. భారతదేశంలో ప్రతీ సెకనుకు దాదాపు 4,000 పైగా పార్లే-జి బిస్కెట్ ప్యాకెట్లు అమ్ముడవుతాయని ఒక అంచనా. నెలకు దాదాపు 100 కోట్లకు పైగా ప్యాకెట్లు మార్కెట్లోకి వెళ్తాయి. ఒక్క ప్యాకెట్‌పై 10 పైసలు లేదా 20 పైసలు లాభం వచ్చినా.. వందల కోట్ల ప్యాకెట్లు అమ్ముడైనప్పుడు అది కంపెనీకి వేల కోట్ల రూపాయల వార్షిక నికర లాభాన్ని తెచ్చిపెడుతుంది.

**లోకల్ మాన్యుఫ్యాక్చరింగ్ రవాణా ఖర్చుల తగ్గింపు**

బిస్కెట్లు తేలికగా ఉంటాయి కానీ ఎక్కువ స్థలాన్ని ఆక్రమిస్తాయి. ఒకే ఫ్యాక్టరీలో తయారుచేసి దేశమంతా లారీల్లో పంపితే రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగిపోతాయి. అందుకే పార్లే కంపెనీ దేశవ్యాప్తంగా దాదాపు 100 కంటే ఎక్కువ కాంట్రాక్ట్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేసింది. ఏ ప్రాంతంలో బిస్కెట్లు అవసరమో, దానికి అత్యంత సమీపంలోనే తయారుచేసి స్థానిక మార్కెట్లకు పంపుతుంది. దీనివల్ల డీజిల్, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు భారీగా ఆదా అవుతాయి. పార్లే-జి కేవలం బిస్కెట్ మాత్రమే కాదు.. సామాన్యుడి ఎమోషన్. తెల్లవారుజామున పనిచేసే కార్మికుడి నుంచి హాస్టల్ రూమ్‌లో ఉండే స్టూడెంట్ వరకు అందరికీ ఆకలి తీర్చే బడ్జెట్ స్నాక్. ఎలాంటి ఆర్భాటం లేని ఎల్లో కలర్ ప్యాకింగ్, ఆ చిన్నారి పాప బొమ్మను దశాబ్దాలుగా మార్చకుండా కొనసాగించడం వల్ల మార్కెట్లో అచంచలమైన నమ్మకం ఏర్పడింది.

## కొడుకు సంపాదించిన ఆస్తిలో తండ్రికి

### వాటా ఉంటుందా..? చట్టం ఏం చెప్తుందో తెలుసుకోండి



తల్లిదండ్రుల ఆస్తిలో పిల్లలందరికీ సమాన హక్కు ఉంటుందన్న విషయం తెలిసిందే. మరి కొడుకు సంపాదించిన ఆస్తిపై తల్లిదండ్రులకు ఎలాంటి హక్కులు ఉంటాయి? ఒకవేళ కొడుకు అకాల మరణం చెందితే ఆస్తి మొత్తం భార్యకే దక్కుతుందా లేక తల్లిదండ్రులకు కూడా వాటా వస్తుందా? హిందూ వారసత్వ చట్టం ప్రకారం కొడుకు ఆస్తిలో ఎవరికి ఎంత వాటా ఉంటుందో స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. తల్లిదండ్రుల సంపాదన లేదా వారసత్వ ఆస్తిలో పిల్లలందరికీ సమాన హక్కులు ఉంటాయనే విషయం అందరికీ తెలిసిందే. ఒకవేళ అది సొంత సంపాదన అయితే.. తల్లిదండ్రులు తమ ఇష్టానుసారం ఎవరికైనా వీలునామా రాసి ఇవ్వవచ్చు. కానీ కొడుకు సంపాదించిన ఆస్తి విషయంలో చట్టం ఏం చెబుతోంది? కొడుకు ఆస్తిలో తల్లిదండ్రులకు హక్కు ఉంటుందా? లేక మొత్తం ఆస్తి భార్య, పిల్లలకే దక్కుతుందా? అనే విషయాలు చాలా మందికి తెలియవు. హిందూ వారసత్వ చట్టం ప్రకారం.. ఒక పురుషుడు ఎలాంటి వీలునామా రాయకుండా మరణిస్తే.. అతని ఆస్తి మొదట క్లాస్-1 చట్టబద్ధ వారసులు అంటే భార్య, పిల్లలు, తల్లికి చెందుతుంది. మరణించిన వ్యక్తి వీలునామా రాయకపోతే అతని ఆస్తి ఈ క్లాస్-1 వారసులందరికీ సమాన వాటాలుగా పంపిణీ అవుతుంది. ఉదాహరణకు.. ఒక వ్యక్తికి భార్య, ఒక బిడ్డ, తల్లి ఉంటే ఆస్తి మూడు సమాన భాగాలుగా విభజించబడుతుంది.

తండ్రికి వాటా ఎప్పుడు దక్కుతుంది?

చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం.. కొడుకు ఆస్తికి సంబంధించి తల్లి క్లాస్-1 వారసురాలు కాగా తండ్రిని క్లాస్-2 వారసుడిగా పరిగణిస్తారు. తల్లికి భార్యాపిల్లలతో పాటు ప్రాథమికంగానే సమాన వాటా పొందే చట్టబద్ధ హక్కు ఉంటుంది. క్లాస్-1 వారసులు ఎవరూ లేని పక్షంలోనే ఆస్తి క్లాస్-2 వారసుడైన తండ్రికి లేదా ఇతర బంధువులకు చేరుతుంది.

వివాహితులు, అవివాహితుల విషయంలో నిబంధనలు

వ్యక్తి వైవాహిక స్థితిని బట్టి ఆస్తి బదిలీ నియమాలు మారుతాయి..

అవివాహితుడైన పురుషుడు మరణిస్తే: ఆస్తిపై మొదటి హక్కు తల్లికే దక్కుతుంది. తల్లి జీవించి లేకపోతే, అప్పుడు ఆస్తి తండ్రికి, ఆపై ఇతర క్లాస్-2 వారసులకు చెందుతుంది.

పెళ్లైన వ్యక్తి మరణిస్తే: భార్య క్లాస్-1 వారసురాలిగా పరిగణించబడుతుంది. అయితే ఆస్తి మొత్తం ఆమెకే చెందదు. మరణించిన వ్యక్తి తల్లి, పిల్లలతో కలిసి ఆమె సమానంగా పంచుకోవాల్సి ఉంటుంది.

మహిళ మరణించిన సందర్భంలో: ఒక స్త్రీ వీలునామా లేకుండా మరణిస్తే, ఆమె ఆస్తి మొదట ఆమె పిల్లలకు, భర్తకు చెందుతుంది. వారు లేని పక్షంలో భర్త తరపు వారసులకు.. ఆ తర్వాతే ఆమె తల్లిదండ్రులకు దక్కుతుంది.

క్లాస్-1, క్లాస్-2 వారసులు అంటే ఎవరు?

క్లాస్-1 : కుమారుడు, కుమార్తె, భార్య, తల్లి.

క్లాస్-2: తండ్రి, సోదరులు, సోదరీమణులు, వారి పిల్లలు, ఇతర దగ్గరి రక్తసంబంధీకులు.

కుటుంబాల్లో భవిష్యత్తులో వచ్చే ఆస్తి తగాదాలను, న్యాయపరమైన చిక్కులను నివారించడానికి జీవించి ఉన్నప్పుడే చట్టబద్ధంగా వీలునామా రాసుకోవడం ఉత్తమ మార్గమని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. నిర్దిష్ట పరిస్థితులు, ప్రాంతీయ ఆచారాలను బట్టి చట్టపరమైన అంశాల్లో మార్పులు ఉండవచ్చని, పూర్తి వివరాలకు లీగల్ నిపుణులను సంప్రదించాలని స్పష్టం చేస్తున్నారు.

## రూ.20 వేలలోపే పెట్టుబడి ఇంటి నుంచే

### 5 బిజినెస్‌లు నెలకు రూ.40 వేల వరకు ఆదాయం!



నేచురల్ లేదా హెర్బల్ ఉత్పత్తులపై ఆసక్తి ఉన్నవారు చిన్న స్థాయిలో ఈ రంగంలోకి ప్రవేశించవచ్చు. రోజ్ వాటర్, ముల్తానీ మట్టి, హెయిర్ ఆయిల్స్, హోమ్‌మేడ్ సోప్స్ వంటి ఉత్పత్తులను తయారు చేసి ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌తో విక్రయించవచ్చు.

ప్రారంభ పెట్టుబడి సుమారు..

బిజినెస్ ప్రారంభించాలంటే లక్షల రూపాయలు అవసరమని చాలామంది భావిస్తారు. కానీ తక్కువ పెట్టుబడితో కూడా కొన్ని చిన్న వ్యాపారాలను ఇంటి నుంచే ప్రారంభించవచ్చు. ముఖ్యంగా డిజిటల్ మార్కెటింగ్, ఫుడ్, గిఫ్టింగ్, రీసెల్లింగ్ వంటి రంగాల్లో తక్కువ పెట్టుబడితో అవకాశాలు ఉన్నాయి. రూ.10 వేల నుంచి రూ.20 వేల బడ్జెట్‌తో ప్రారంభించగల ఐదు బిజినెస్ ఐడియాలు ఇవి.

1. కస్టమైజ్డ్ గిఫ్టింగ్, ప్రింటింగ్ బిజినెస్

బర్త్‌డేలు, వివాహాలు, యానివర్సరీలు, పండుగలు, కార్పొరేట్ ఈవెంట్స్ సందర్భంగా కస్టమైజ్డ్ గిఫ్ట్స్‌కు డిమాండ్ ఉంటుంది. మగ్స్, టీ-షర్ట్స్, కుషన్స్, కీచైన్లు వంటి వస్తువులపై పేర్లు, ఫొటోలు లేదా ప్రత్యేక సందేశాలను ప్రింట్ చేసి విక్రయించవచ్చు. ఈ బిజినెస్‌ను ప్రారంభించడానికి సుమారు రూ.12 వేల నుంచి రూ.18 వేల వరకు పెట్టుబడి అవసరం కావచ్చు. ఉదాహరణకు రూ.80-100 వరకు తయారీ ఖర్చయ్యే కస్టమైజ్డ్ మగ్‌ను మార్కెట్‌లో రూ.250-350 వరకు విక్రయించే అవకాశం ఉంటుంది. అయితే వాస్తవ లాభం ముడిసరుకు, మార్కెటింగ్, ఆర్డర్ల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది.

మొదట చిన్న ఆర్డర్లతో ప్రారంభించి కస్టమర్ బేస్ పెంచుకోవాలి.

2. ఇంట్లోనే రెడీ-టు-కుక్ ఫుడ్ బిజినెస్

ఉద్యోగులు, విద్యార్థులు, బిజీగా ఉండే కుటుంబాల్లో ఇంటి వంటలకు డిమాండ్ ఉంటుంది. అందుకే ఇంటి నుంచే రెడీ-టు-కుక్ లేదా ఫ్రోజెన్ ఫుడ్ తయారు చేసి విక్రయించే అవకాశం ఉంది. పరాటా బేస్, థేప్లా, అల్లం-వెల్లుల్లి పేస్ట్, సమోసాలు, కబాబ్‌లు, ఇంట్లో తయారు చేసిన మసాలాలు వంటి ఉత్పత్తులను తయారు చేయవచ్చు. ప్రారంభ పెట్టుబడి సుమారు రూ.8 వేల నుంచి రూ.15 వేల వరకు ఉండవచ్చని కథనం పేర్కొంటోంది. ప్యాకేజింగ్, సీలింగ్ మెషిన్, ముడి పదార్థాలు వంటి వాటికి ఖర్చు అవుతుంది. ముందుగా 20-30 మంది రెగ్యులర్ కస్టమర్లను సంపాదించుకోవడం ద్వారా వ్యాపారాన్ని క్రమంగా పెంచుకోవచ్చు.

గమనిక: ఆహార వ్యాపారం ప్రారంభించేటప్పుడు స్థానిక నిబంధనలు, అవసరమైన లైసెన్సులు, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి.

3. డ్రాప్‌షిప్పింగ్, రీసెల్లింగ్

స్టాక్‌ను పెద్ద మొత్తంలో ఇంట్లో నిల్వ చేయకుండా ఆన్‌లైన్‌లో ఉత్పత్తులను విక్రయించే విధానాల్లో డ్రాప్‌షిప్పింగ్ ఒకటి. ఇందులో విక్రేత, కస్టమర్, సరఫరాదారు మధ్య సమన్వయం చేయాల్సి ఉంటుంది. సుమారు రూ.5 వేల నుంచి రూ.10 వేలతో ప్రారంభించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ట్రెండింగ్ ఉత్పత్తులను గుర్తించి సోషల్ మీడియా లేదా ఆన్‌లైన్ స్టోర్ ద్వారా ప్రమోట్ చేయవచ్చు. ప్రతి ఉత్పత్తిపై వచ్చే మార్జిన్ ఉత్పత్తి, సరఫరాదారు, డెలివరీ ఖర్చులు, ప్లాట్‌ఫామ్ ఫీజులపై ఆధారపడి ఉంటుంది.

4. క్లౌడ్ లాండ్రీ, స్టీమ్ ఐరనింగ్ పికప్ సర్వీస్

అపార్ట్‌మెంట్లు, పట్టణ ప్రాంతాల్లో బట్టలు ఉతకడం, ఇస్త్రీ చేయించడం కోసం సర్వీసులకు డిమాండ్ ఉంటుంది. మీరు స్వయంగా పెద్ద లాండ్రీ ఏర్పాటు చేయకుండా పికప్--డెలివరీ సర్వీస్ మోడల్‌లో కూడా ప్రారంభించవచ్చు. కమర్షియల్ స్టీమ్ ఐరన్, హ్యాంగర్లు, గార్మెంట్ కవర్లు, ప్రచార కరపత్రాలు వంటి వాటితో ప్రారంభించవచ్చు. ఈ వ్యాపారానికి సుమారు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ప్రారంభ ఖర్చు కావచ్చని చెబుతున్నారు. ప్రత్యేకంగా డోర్‌స్టెప్ పికప్, డెలివరీ అందిస్తే స్థానికంగా కస్టమర్లను ఆకర్షించే అవకాశం ఉంటుంది.

5. హెర్బల్, ఆర్గానిక్ బ్యూటీ ప్రొడక్ట్స్

నేచురల్ లేదా హెర్బల్ ఉత్పత్తులపై ఆసక్తి ఉన్నవారు చిన్న స్థాయిలో ఈ రంగంలోకి ప్రవేశించవచ్చు. రోజ్ వాటర్, ముల్తానీ మట్టి, హెయిర్ ఆయిల్స్, హోమ్‌మేడ్ సోప్స్ వంటి ఉత్పత్తులను తయారు చేసి ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌తో విక్రయించవచ్చు. ప్రారంభ పెట్టుబడి సుమారు రూ.10 వేల నుంచి రూ.16 వేల వరకు ఉండవచ్చని అంచనా. స్థానిక బ్యూటీ పార్లర్లు, సోషల్ మీడియా గ్రూపులు, పరిచయాల ద్వారా మొదట కస్టమర్లను సంపాదించుకోవచ్చు.

నెలకు రూ.30-40 వేల ఆదాయం నిజమేనా?

ఈ ఐదు వ్యాపారాల్లో నెలకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఆదాయం వస్తుందని గ్యారంటీ లేదు. ఇందులో అందించిన సమాచారం ఆదాయ, లాభాల సంఖ్యలు అంచనాలు మాత్రమే. కస్టమర్ల సంఖ్య, మీ ప్రాంతంలో డిమాండ్, ఉత్పత్తి ధర, పోటీ, మార్కెటింగ్, ముడిసరుకు ఖర్చు, మీ పని సమయం వంటి అంశాలపై అసలు లాభం ఆధారపడి ఉంటుంది.

చివరిగా..

మీ దగ్గర రూ.10 వేల నుంచి రూ.20 వేల బడ్జెట్ ఉంటే వెంటనే పెద్దగా పెట్టుబడి పెట్టడం కంటే ముందుగా చిన్న స్థాయిలో మార్కెట్‌ను పరీక్షించడం మంచిది. మొదట కొద్దిమంది కస్టమర్లతో ప్రారంభించి, స్పందన బాగుంటే క్రమంగా పెట్టుబడి మరియు వ్యాపారాన్ని పెంచుకోవచ్చు.

గమనిక: ఇది సాధారణ వ్యాపార సమాచారం మాత్రమే. పెట్టుబడి పెట్టే ముందు మీ స్థానిక మార్కెట్, చట్టపరమైన అవసరాలు, ఖర్చులు, పన్నులు, లాభదాయకతను స్వయంగా పరిశీలించండి.